


నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
బుధవారం 8 అక్టోబర్ 2025 పేజీలు 11

### బస్సు చార్జీల పెంపుతో

# సామాన్యులపై భారం

### ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ బస్సు చార్జీలు పెంచి సామాన్యులపై శనివారం మోపుతుందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా మహిళలతో మాట్లాడుతూ బస్సు చార్జీలను ఒకేసారి పది రూపాయలు అనిపించి మధ్యతరగతి ప్రయాణికుల జేబులు కొల్లగొట్టడం దుర్మార్గమైన చర్యా అని అన్నారు. మహాలక్ష్మి పేరుతో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించినా, మిగతా వారికి టికెట్ ధర పెంచడం అన్యాయం అన్నారు. ఫ్రీ బస్సు పథకంతో దివాలా తీసిన ఆర్టీసీని గట్టెక్కించాల్సింది పోయి, సామాన్య ప్రయాణికుల నంది విరచాలని చూడడం సమంజసం కాదన్నారు.

## మేము సైతం ఓట్ చోరీకి మొదటి సిగ్నేచర్ క్యాంపెయిన్

- ఓట్ చోరీతో ప్రమాదంలో భారత ప్రజాస్వామ్య వ్యవస్థ
- సిగ్నేచర్ క్యాంపెయిన్‌లో ఏఐసిసి ఇంఛార్జ్ సెక్రటరీ విశ్వనాథన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనీల్ కుమార్ యాదవ్,కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో బీ కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం ఎలక్షన్ కమీషన్ తో కుమ్మక్కై ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ,పౌరుల హక్కైన ఓట్లను దొంగలిస్తూ దొడ్డిదారిన అధికారాన్ని కాపాడుకుంటున్న తీరుకు వ్యతిరేకంగా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఏఐసిసి అగ్ర నాయకులు, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారు దేశవ్యాప్తంగా చేస్తున్న ఉద్యమానికి మద్దతుగా రాష్ట్రంలోనే మొట్టమొదటి సిగ్నేచర్ క్యాంపెయిన్ మంగళవారం నియోజకవర్గంలోని బాలంరాయి చౌరస్తాలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సిగ్నేచర్ క్యాంపెయిన్ కు ముఖ్య అతిథులుగా ఏఐసిసి ఇంఛార్జ్ సెక్రటరీ పి.విశ్వనాథన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, యంపీ ( రాజ్యసభ)అనీల్ కుమార్ యాదవ్ గార్లు హాజరయ్యారు .ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున హాజరై

మిగతా 2లో

### జిల్లా కలెక్టరేట్‌లో

## వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మహా రుషీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా బి.సి. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలని పాల్గొని,వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి,జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదర్శమైన రామాయణంను రచించిన వాల్మీకి సత్యం,ధర్మం, న్యాయం,సేవా వంటి విలువలను సమాజానికి చాటిచెప్పారని ఆయన అన్నారు. సంస్కృత సాహిత్యంలో ఆయన పోషించిన పాత్ర ఎంతో వర్ణించలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. వెంకటాచారి,బి.సి. సంక్షేమ శాఖ ఉప సంచాలకులు జి. ఆశన్న, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటాజీ, లా ఆఫీసర్ శ్రీధర ఏస్సీ కార్పొరేషన్ ఈ.డి. డా. రమేష్, జిల్లా కలెక్టరేట్ ఇన్‌ఛార్జీ ఏ.ఓ. విజయలక్ష్మి, ఉద్యోగులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### గ్యారంటీలు అమలు చేయని

## కాంగ్రెస్‌ను నిలదీయాలి

### ఎమ్మెల్యే వివేకానంద




కొంపల్లి మేజర్ న్యూస్ : హామీల అమలుపై రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇచ్చిన గ్యారంటీలు అమలు చేయని కాంగ్రెస్ ను నిలదీయాలి బోరబండ డివిజన్ ఇంచార్జ్, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ డివిజన్ లో అన్నా నగర్ లో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, బిఆర్ఎస్ జూబ్లీహిల్స్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ప్రజల సంక్షేమం, అభివృద్ధికి గోపీనాథ్ చేసిన సేవలను ప్రజలు స్మరించుకున్నారు. అదేవిధంగా మరోమారు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రజలను నయవంచన చేసేందుకు ప్రచారం పేరుతో తిరుగుతున్న కాంగ్రెస్ నాయకులకు “బాకీ కార్డు” చూపించి ఆరు గ్యారంటీల అమలుపై నిలదీయాలన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్నా నగర్ బస్తీని నిలబెట్టింది గోపన్ననే అని, సునితమ్మ గెలుపుతో జూబ్లీహిల్స్ లో మళ్లీ గులాబీ జెండా ఎగరాలన్నారు. 2023 శాసనసభ ఎన్నికల్లో అబద్ధపు హామీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ, మరో మారు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో అభివృద్ధి జపం పటిస్తూ మరో మారు ప్రజలను నయవంచనకు గురి చేస్తుందన్నారు. కాంగ్రెస్ నాయకుల దొంగ మాటలను ప్రజలు నమ్మవద్దని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండి సునితమ్మ గెలిపించుకున్నప్పుడే నియోజకవర్గంలోని ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాగంటి గోపీనాథ్ కుమారుడు మాగంటి వాత్సల్యనాథ్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు క్రిష్ణ మోహన్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు విజయ్ కుమార్, వసంత రావు, మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ పవన్ కుమార్‌ను సీఈఓగా నియమించిన కేర్ హాస్పిటల్స్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: భారతదేశంలో ప్రముఖ ఆరోగ్య సేవల సంస్థగా పేరుగాంచిన కేర్ హాస్పిటల్స్, తమ కొత్త చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ)గా డాక్టర్ పవన్ కుమార్‌ను నియమించినట్లు ప్రకటించింది. ఈ కొత్త బాధ్యతల్లో డాక్టర్ పవన్ కుమార్, సంస్థ వ్యూహాత్మక నిర్ణయాలు, కార్యకలాపాలు మరియు విస్తరణ కార్యక్రమాలకు నాయకత్వం వహించనున్నారు. దేశవ్యాప్తంగా నాణ్యమైన, అందుబాటులో ఉండే ఆరోగ్య సేవలను అందించాలనే కేర్ హాస్పిటల్స్ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లడం ఆయన ప్రధాన ధ్యేయం. డాక్టర్ కుమార్ ఒక అనుభవజ్ఞుడైన ఆరోగ్య నిపుణుడు. ఆసుపత్రి కార్యకలాపాలు, వ్యాపార అభివృద్ధి, వైద్య నిర్వహణలో ఆయనకు విస్తృత అనుభవం ఉంది. దేశంలోని ప్రముఖ ఆరోగ్య సంస్థల్లో పదేళ్లకు పైగా ఉన్నత స్థాయిలో పనిచేసిన ఆయనకు వ్యూహ రూపకల్పన, లాభనష్టాల నిర్వహణ, బృంద నాయకత్వంలో లోతైన పరిజ్ఞానం ఉంది. మత్తు విభాగం (అనస్థీషియా)లో నిపుణుడిగా విద్యాభ్యాసం చేసిన డాక్టర్ కుమార్, చండీగఢ్‌లోని పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (పీ.జీ.ఐ.ఎమ్.ఇ.ఆర్) నుండి మత్తు వైద్యశాస్త్రంలో డాక్టరేట్, అలాగే భారతీయ వ్యాపార పాఠశాల (ఐ.ఎస్.బీ.) నుండి ఆర్థికశాస్త్రం ఆరోగ్య నిర్వహణలో ఉన్నత పట్టాలు పొందారు. ఈ విద్యా నేపథ్యం ఆయనకు వైద్య పరిజ్ఞానం, వ్యూహాత్మక ఆలోచన రెండింటినీ సమన్వయం చేసే ప్రత్యేక దృష్టి కలిగించింది. డాక్టర్ పవన్ కుమార్‌ను కేర్ హాస్పిటల్స్ సీఈఓ గా స్వాగతిస్తూ, క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఖన్నా మాట్లాడుతూ, "డాక్టర్ పవన్ కుమార్ మా సంస్థలో చేరడం మాకు చాలా ఆనందంగా ఉంది. ఆరోగ్య రంగంపై ఆయనకు ఉన్న లోతైన అవగాహన, శ్రేష్ఠతకు కట్టుబాటు, నాయకత్వ గుణాలు మా సంస్థకు ఎంతో విలువైనవిగా మారతాయి. రోగి సేవల్లో, ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణల్లో కేర్ హాస్పిటల్స్ ముందంజలో కొనసాగేందుకు ఆయన చూపించే కొత్త దృష్టికోణం, వ్యూహాత్మక దిశ ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. కేర్ హాస్పిటల్స్ గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ, "కరుణ, సమగ్రత, క్లినికల్ నైపుణ్యాలకు అంకితభావంతో పనిచేసే కేర్ హాస్పిటల్స్‌లో భాగమవ్వడం నాకు గౌరవంగా ఉంది. మా వైద్య నైపుణ్యాన్ని మరింత బలోపేతం చేయడం, నాణ్యమైన వైద్యం అందరికీ అందుబాటులో ఉండేలా చూడడం, సహకారం మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించే సంస్కృతిని పెంపొందించడం నా ప్రధాన లక్ష్యం. మనం కలిసి, శ్రేష్ఠతను సానుభూతితో మేళవించిన ఆరోగ్య సేవా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని అన్నారు. డాక్టర్ కుమార్ నాయకత్వంలో, కేర్ హాస్పిటల్స్ ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ, నాణ్యమైన ఆరోగ్య సేవలను మరింత మందికి చేరేలా చేస్తోంది. రోగులు, ప్రజలు ప్రతి నిర్ణయంలో కేంద్రంగా ఉండే సంస్కృతిని ఆయన పెంపొందిస్తున్నారు. ఆయన దార్శనికతతో కేర్ హాస్పిటల్స్, దేశవ్యాప్తంగా కమ్యూనిటీలకు విశ్వసనీయ ఆరోగ్య భాగస్వామిగా మరింత బలపడుతోంది. నైతిక వైద్య విధానం, ఆధునిక వైద్య నైపుణ్యం, మరియు హృదయపూర్వక సేవలతో కేర్ హాస్పిటల్స్ దేశంలోని అత్యంత గౌరవనీయ మల్టీ స్పెషాలిటీ ఆరోగ్య నెట్‌వర్క్ లలో ఒకటిగా నిలుస్తోంది. ఈ విలువల ఆధారంగా, కేర్ హాస్పిటల్స్ శ్రేష్ఠత, సమగ్రత కరుణతో భారత ఆరోగ్య రంగ భవిష్యత్తును తీర్చిదిద్దుతోంది.

# రతన్ నావెల్ టాటా మొదటి వర్ధంతి సందర్భంగా సదస్సు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : భారతదేశ పారిశ్రామికవేత్త, దాత, పద్మభూషణ్, పద్మ విభూషణ్ రతన్ నావెల్ టాటా మొదటి వర్ధంతి ఈనెల 9 న ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఉదయం 11 గంటలకు మెహదీపట్నం లోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల ఆటో నమస్ ఆడిటోరియంలో "రతన్ నావెల్ టాటా లెసన్స్ ఫ్రం ఏ లైఫ్ ఆఫ్ ఇంటిగ్రిటీ అండ్ ఇన్నోవేషన్ అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ సిటిజన్స్ గౌరవ కార్యదర్శి బండారి దయానంద్ యాదవ్ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నగరంలోని పాఠశాల, కళాశాల స్థాయిలో వ్యాసరచన పోటీలను తెలుగు, హిందీ, ఉర్దూ,ఇంగ్లీష్ భాషలలో నిర్వహించామని గెలుపొందిన విజేతలకు జ్ఞాపిక, ప్రశంసాపత్రాలతో బహుమతులు ప్రధానం చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికల పురుషోత్తం, ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ డిపార్ట్మెంట్ సీనియర్ ప్రొఫెసర్ శ్రీ ఏ.పాట్రిక్, సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. సిస్టర్. విజయ రాణి, ఎస్ డి ఎస్ ఎం సి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ బండారు దయానంద్ యాదవ్, సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల కామర్స్ డిపార్ట్మెంట్ అధినేత హెచ్ ఓ డి , మహిత దావల తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని రాజ్ నారాయణ ముదిరాజ్ పేర్కొన్నారు.

## టిఎన్‌జివో జిల్లా ప్రతినిధులను ఘనంగా సత్కరించిన నిలోఫర్ ఆసుపత్రి నూతన యూనిట్ కార్యవర్గం ప్రతినిధులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టిఎన్‌జివోస్ హైదరాబాద్ జిల్లా నిలోఫర్ ఆసుపత్రి యూనిట్‌కు నూతన కార్యవర్గం ఏర్పాటు అయింది. ఈ యూనిట్‌కు నిర్వహించిన ఎన్నికలకు ఎన్నికల అధికారిగా ఖాలీద్ అహ్మద్ వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన యూనిట్ కార్యవర్గం పేర్లను ఎన్నికల అధికారి ఖాలీద్ ప్రకటించారు. యూనిట్ నూతన అధ్యక్షులుగా ఎస్. గోపాలకృష్ణ,ఉపాధ్యక్షులుగా జి. శ్రీనివాస్, కార్యదర్శిగా ఈ.జోయల్,జాయింట్ సెక్రెటరిగా జి. జనార్ధన్, కోశాధికారిగా కె. జగన్‌మోహన్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరి ఐ. సరిత,కార్యవర్గ సభ్యులుగా మహ్మద్ అబ్దుల్ అజీజ్ ఇర్ఫాన్,కె. పృథ్వీ రాజ్‌లు ఎన్నికైనట్లు ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ప్రతినిధులు మంగళవారం జిల్లా అధ్యక్షులు విక్రమ్‌కుమార్,కార్యదర్శి కురాడి శ్రీనివాస్,అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్, కోశాధికారి జె. బాల్‌రాజ్‌లనుకల్సి ప్రత్యేకంగా శాలువాకప్పి ఘనంగా సత్కరించి,కృతజ్ఞతలు తెలియజేశారు. తమను గెలిపించిన నిలోఫర్ ఆసుపత్రి టిఎన్‌జివో ఉద్యోగులందరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు నూతన అధ్యక్షులు,కార్యదర్శి తెలిపారు.




# మేము సైతం ఓట్ చోరీకి మొదటి సిగ్నేచర్ క్యాంపెయిన్

**మొదటిపేజీ తరువాయి...** ఓట్ చోరీకి వ్యతిరేకంగా సంతకాలు చేసి తమ నిరసనను తెలియజేశారు.సంతకాల సేకరణ అనంతరం నిర్వహించిన సభలో విశ్వనాథన్ , అనీల్ కుమార్ యాదవ్,ఎమ్మెల్యే శ్రీగణేష్ లు మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. ?? కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అడ్డదారిలో అధికారాన్ని నిలబెట్టుకోవడానికి ఎలక్షన్ కమిషన్ తో కుమ్మక్కై ఓట్ల చోరీకి పాల్పడుతుంది. ? బిజెపి ఓట్ల చోరీకి పాల్పడకుండా ఉంటే మొన్నటి ఎన్నికలలోనే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేది ఇటీవలనే రాహుల్ గాంధీ గారు బెంగళూరులో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఓట్ల చోరీ జరుగుతున్న తీరును కళ్ళకు కట్టినట్టు వివరించారు . ?? గత ఎన్నికలకు ముందు రాహుల్ గాంధీ గారు కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు చేపట్టిన పాదయాత్రలో బిజెపి చేస్తున్న ఈ కుట్రలను ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారు. ?? కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తమకు అవసరమైనప్పుడు ఎలక్షన్ కమిషన్ ద్వారా ఓట్లను చేర్చుకోవడం ,అవసరం లేనప్పుడు ఓట్లను తొలగించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుంది. రాబోయే బీహార్ ఎన్నికలలో కూడా బిజెపి ఎలక్షన్ కమిషన్ తో కుమ్మక్కై నోటిఫికేషన్ కు ఒక రోజు ముందు అక్కడి మహిళల ఖాతాలో డబ్బులను జమ చేశారు ?? ఎలక్షన్ కమిషన్ అనేది స్వయం ప్రతిపత్తి సంస్థ . ?? అటువంటి సంస్థ ఇట్లాంటి చర్యలను సమర్థించడం వాంఛనీయం కాదు. దేశంలో యువత




రాజకీయాల్లోకి వచ్చి చైతన్యం కావాలనే ఉద్దేశంతోనే రాజీవ్ గాంధీ గారు 18 ఏళ్ళకే ఓటు హక్కు కల్పించారు??నేటి ఎలక్షన్ కమిషన్ తీరుతో ప్రజాస్వామ్య మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది ?? ఓటు చోరీకి వ్యతిరేకంగా సిగ్నేచర్ క్యాంపెయిన్ ం ా ( ష ్ ట ం ల ో స ే వె ం ట వె ం ద టి సా రి గా కంటోన్మెంట్ నియోజకవర్గంలో నిర్వహించడం ఆనందంగా ఉంది ?? రాహుల్ గాంధీ గారు ఓట్ చోరీకి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటానికి మద్దతుగా దేశవ్యాప్తంగా 5 కోట్ల సంతకాలను సేకరించి గౌరవ రాష్ట్రపతి గారికి అందించాలనేది కాంగ్రెస్ పార్టీ లక్ష్యం ?? కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి భారీగా సంతకాలు సేకరణ చేసి అధిష్టానానికి అందిస్తాం. ??గౌరవ రాష్ట్రపతి గారు వెంటనే ఎలక్షన్ కమిషన్ ను ప్రక్షాలన చేయాలి. ఈ కార్యక్రమంలో పాల్గొని ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ధన్యవాదాలు

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం





హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసురాబాద్ డివిజన్ లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ కాలనీ లో డ్రైనేజీ వ్యవస్థ బ్లాక్, వరద నీరు రాకపోకల ఇబ్బందులు, పవర్ బోర్, హ్యాండ్ పంపులు పనిచేయకపోవడం వంటి సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులతో కార్పొరేటర్ హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్బి ప్రేమ్ కుమార్ తో కలిసి సమస్యలను పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో స్థానికులు వెంకటేష్ గౌడ్, ధన్పాల్ గౌడ్, టిఆర్ఎస్ సూపర్వైజర్ సక్రనాయక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులను అభినందించాలి

### పి. రవి ప్రసాద్ గౌడ్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు




సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధనగర్ జీహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులు ఈ రోజు వారాసిగూడా పోచమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించగా పూజకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ పాల్గొన్నారు. దసరా నవరాత్రులు ముగిసిన అనంతరం నవరాత్రులలో అనుదినం జీహెచ్ఎంసి సిబ్బంది పారిశుద్ధ్యంలో అనేక మంది కార్మికులు వీధులలో మండపాల వద్ద పరిశుభ్రతను అందిస్తూ పండుగ సమయాల్లో వర్షాలకు సైతం లెక్కచేయకుండా వాళ్ల ఆరోగ్యాన్ని సైతం పణంగా పెట్టి వాళ్లు పండుగలకు కూడా దూరంగా ఉంటూ వారు చేసిన సేవలు అభినందించదగినవని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్, సూపర్వైజన్ గిరి తదితరులు పాల్గొన్నారు.

## పువ్వాడను మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్లు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: రాష్ట్ర మాజీ రవాణా శాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్ ని యూసఫ్ గూడా కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, వెంగళరావు నగర్ కార్పొరేటర్ దేదీప్య విజయ్, సీతాఫల్ మండి కార్పొరేటర్ సామల హేమ, అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి, బుద్ధ నగర్ కార్పొరేటర్ కంది శైలజలు జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత తో కలిసి పువ్వాడ అజయ్ కుమార్ ని వారి నివాసంలో కలిశారు. జూబ్లీహిల్స్ గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగర వేయడమే లక్ష్యంగా అఖండ మెజార్టీతో విజయం సాధించాలని పువ్వాడ ఆకాంక్షించారు.

# బీసీ నేతల సమావేశం!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :బీసీ ల రాజకీయ ఎదుగుదలను అడ్డుకుంటున్న దెవరు ?- అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం ఎస్ వీ కే లో నిర్వహించారు.రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయి సమావేశాలే కాకుండా మండల స్థాయిలో బీసీ ల సమావేశాలు పెట్టాలని వక్తలు సూచించారు.పాన్ షాప్ పెట్టినట్లు బీసీ పార్టీలు పుట్టు
కొస్తున్నాయని ఇది సరికాదని అన్నారు.బీసీ రాజ్యాధికార పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.అందీ అందన్నట్లు 42 శాతం
బీసీ రిజర్వేషన్ ఉందని వక్తలు పేర్కొన్నారు.ఆర్థికంగా బలంగా ఉన్న బీసీ నేతలకు సహకరించాలని కోరారు.బీసీ లు ఐక్యంగా ఉండాలని కోరారు.రాజ్యాధికారం సాధించాలని కోరారు.ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే స్థానిక ఎన్నికలు వాయిదా వేయాలని కోరారు.చలో రాజభవన్-పిలుపు నిచ్చి రాజభవన్ ముట్టడిస్తామని సమావేశ ప్రతినిధులు పేర్కొన్నారు.బీసీ లను రెండో తరగతి మనుష్యులుగా చూస్తున్నారని అన్నారు.జనాభా ప్రాతిపదికన బీసీ లకు రాజ్యాంగమే రిజర్వేషన్లు ప్రకటించాలన్నారు.సామాజిక న్యాయం ప్రాతిపదికన ఏ పార్టీ లేకపోవడం బాధాకరమని అగ్రకులాలే ప్రధాన పార్టీలలో ప్రాతినిధ్యం అధికారం చెల్లయిస్తున్నారని అన్నారు.దాసు సురేష్ - బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపకులు ఈ సమావేశాన్ని నిర్వహించారు.బీసీ లు తిరుగుపాటు సిపాయి తిరుగుబాటులా రావాలాన్నారు.అన్ని ప్రజా సంఘాలు ఈడబ్లూయస్ - రిజర్వేషన్ ఎత్తివేయాలని కోరారు.పావులూరి రామ కేష్ణయ్య2003 లో బీసీ యునైటెడ్ ఫ్రంట్ స్థాపించామన్నారు. నాటి సీ ఎం రాజశేఖర్ రెడ్డి 3 సీట్లు ఇస్తామన్నారని కానీ పోలేదన్నారు.పెద్ద పార్టీలకు సపోర్ట్ గా ఉంటున్న బీసీ సంఘాల వల్ల వరిగేది ఏమీలేదన్నారు. హైకోర్టు లో కేసు ఉన్నప్పుడు సుప్రీంకోర్ట్ లో కేసు వేస్తే కొట్టివేయడం సహజమే నని కానీ ఇతర రాష్ట్రాల్లో అక్కడి హైకోర్టులు ఇచ్చినతీర్పులు రాజ్యాంగ నిబంధనకు లోబడే ప్రభుత్వాలు రిజెర్వేషన్ ఇవ్వాలని చెబుతున్నాయన్నారు.56.3 బీసీలు ఉన్నారని రేవంత్ రెడ్డి కులగణన అధికారికంగా చెప్పినప్పుడు సుప్రీం కోర్టు లో మన పోరాడాలని పావులూరి సూచించారు. మహా రాష్ట్ర హై కోర్టు ఇచ్చిన తీర్పును చూపి మన హై కోర్టు బీసీ బిల్లును కొట్టివేసే ప్రమాదం ఉందని అన్నారు
మంద వెంకట స్వామి అంబటి బాబురాజన్న మధుసూదన్ గట్ల రాజన్న వంగ రవి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.మడత కిషోర్ బండారు ఉమాదేవి హైమావతి మట్టా జయంతి శారదా సాయి చెంగయ్య లక్ష్మి పాల్గొన్నారు.ఈ డబ్లూఏస్ రిజర్వేషన్లను బీసీ లు అడ్డుకోవడం లేదని కానీ అగ్రకులాల నేతలు బీసీ రిజర్వేషన్ అడ్డుకోడం సరికాదని నిర్వాహకుడు సురేష్ పేర్కొన్నారు.మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ సంఘీభావం తెలిపారు..

## అఖిల భారత విశ్వకర్మ మహాసభ ఎల్బీనగర్ అధ్యక్షులుగా కంపోజు జంగాచారి

### నియామక పత్రం అందజేసిన కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅఖిల భారత విశ్వకర్మ మహాసభ ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షులుగా కంపోజు జంగాచారి నియమితులయ్యారు. ఈ మేరకు మహాసభ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం ఉత్తర్వులు జారీ చేస్తు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర గౌరవ సలహాదారులు అక్కినపల్లి లక్ష్మణచారి తదితరులు పాల్గొన్నారు.

## ఈ పండుగ సీజన్‌లో మెన్ ఆఫ్ ప్లాటినం ఎంఎస్ ధోని సిగ్నేచర్ ఎడిషన్ కోసం షాపింగ్ చేసినప్పుడు పొందండి





హైదరాబాద్, మేజర్‌న్యూస్ఃప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్ (పీజీఐ) ఇండియా అందించే మెన్ ఆఫ్ ప్లాటినం బ్రాండ్ ఈ పండుగ సీజన్‌లో ఎంఎస్ ధోని సిగ్నేచర్ ఎడిషన్‌తో తిరిగి వచ్చింది - ఇది ఆధునిక ఐకాన్ శాశ్వత వార సత్వాన్ని ప్రతిబింబించే ఆభరణాల శ్రేణి. విలువైన ఆభరణాలలో స్వచ్ఛత అత్యున్నత ప్రమాణాలలో ఒకటైన 95% స్వచ్ఛమైన ప్లాటినంతో రూపొందించబడిన ప్లాటినం సహజంగా తెల్లగా ఉంటుంది. ఇది ఎప్పుడూ వెలిసి పోదు లేదా మసకబారదు. ప్రతి పీస్ కూడా శాశ్వతంగా ఉండేలా రూపొందించబడింది - అది సూచించే విలువల మాదిరిగానే. బలమైన, అరుదైన, శాశ్వతమైన, ప్లాటినం ఎంఎస్ ధోని కెరీర్‌ను నిర్వచించిన లక్షణాలను ప్రతిబింబిస్తుంది: కోలుకునే తత్వం, ప్రశాంతత, నిశ్శబ్ద విశ్వాసం. ఈ కలెక్షన్‌లో కొత్తగా చేర్చబడినవి ధోని ప్రయాణం, విలక్షణమైన శైలి భావన నుండి ప్రేరణ పొందాయి. అనుబంధం, బలాన్ని సూచించే స్కల్ప్చరల్ లింక్ బ్రాస్‌లెట్స్ మొదలుకొని కచ్చితత్వం, సూక్ష్మ నైపుణ్యాన్ని ప్రతిబింబించే డ్యూయల్-టోన్ పీసెస్ వరకు, ఈ డిజైన్లు మినిమలిస్ట్‌గా ఉన్నప్పటికీ స్టేట్‌మెంట్ మేకింగ్‌గా ఉంటాయి. క్లీన్ లైన్స్, పర్పస్‌ఫుల్ డిటేల్స్, ధోని సంతకం స్పష్టమైన చెక్కడం ఈ కలెక్షన్ లోని ప్రతి పీస్ ను కూడా వాటి అంతర్గత గొప్పతనానికి గుర్తుగా చేస్తాయి. లోతైన ప్రతీకవాదంతో సౌందర్య శుద్ధీకరణను మిళితం చేసే సామర్థ్యం ఈ కలెక్షన్‌ను మిగితా వాటితో విభిన్నంగా ఉంచుతుంది. ఇవి కేవలం శైలి కోసం ధరించే ఆభరణాలు కాదు, అవి వేటిని సూచిస్తాయి అనే వాటి కోసం. %మీా% ధోని సిగ్నేచర్ ఎడిషన్ సొగసైనదిగా ఉన్నట్లే ఇవి కూడా జీవించే విలువల వ్యక్తిగత జ్ఞాపికగా అర్థవంతంగా ఉంటాయి.

## మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షురాలుగా ఆమనగంటి సుగుణ




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : మహేశ్వరం నియోజకవర్గం హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ , వెల్ఫేర్ అవేర్నెస్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలుగా ఆమనగంటి సుగుణను నియమిస్తున్నట్లుగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గొట్టిముక్కుల మాధవచారి ప్రకటించారు. మంగళవారం ఈ మేరకు హైదర్గూడా ఎన్ఎస్-ఎస్ భవనంలో ఆమెకు నియామక పత్రాన్ని అధ్యక్షుడు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ ఆర్గనైజేషన్ ను దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో మార్పు రావాలని, మానవ హక్కులకు రక్షణ కల్పించాలని కోరారు. అన్ని వనరులు ఉన్న దేశం, ఇంకా అభివృద్ధి చెందుతూనే ఉండటానికి కారణం నాయకుల్లో చిత్తశుద్ధి లేకపోవడ మేనని ఆవేదన చెందారు. దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉన్నదని వెల్లడించారు. నైతిక విలువలతో కూడిన విద్య ప్రస్తుతం సమాజానికి అవసరమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్గనైజ్డ్ ట్రెజరర్ బైరి మాధవి, జాతీయ మహిళా అధ్యక్షురాలు కోటగిరి విశారద, వర్కింగ్ ప్రెసిడెంట్ బాణాల హేమలత, మహిళా ఉపాధ్యక్షురాలు ఎర్రబాను సభ్యులు హరిప్రసాద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 26న వనస్థలిపురంలో బ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃరాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అర్హత కలిగిన బ్రాహ్మణ యువతీ, యువకులకు వివాహ పరిచయ వేదిక అక్టోబర్ 26వ తేదీ నిర్వహించబడుతుందని అసోసియేషన్ అధ్యక్షులు పోచంపల్లి శ్రీధర్‌రావు, కార్యదర్శి నందిరాజు లక్ష్మినారాయణలు తెలిపారు. వనస్థలిపురం గురుద్వారా పక్కనున్న రామాలయంలో వివాహ పరిచయ వేదిక ఉదయం 8 గంటల నుండి జరుగుతుందన్నారు. దరఖాస్తులు సచివాలయనగర్‌లో ఉన్న గాయత్రి భవన్‌లో లభ్యమవుతాయని ఆన్‌లైన్‌లో కూడా ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని వారు తెలిపారు. ఈనెల 16వ తేదీ లోపల దరఖాస్తు చేసుకున్న వధూవరుల వివరములతో ముద్రించిన పుస్తకం పరిచయ వే దిక రోజున అందజేయడమే కాక అదే రోజున వచ్చిన వదూవరుల కోసం స్పాట్ రిజిస్టేషన్ సౌకర్యం కూడా ఏర్పాటు చేయబడిందన్నారు. వివాహము కాని బ్రాహ్మణ వధూవరులు తమ తమ జీవిత భాగస్వామి కొరకు వివాహ పరిచయ వేదికను వినియోగించుకోవాలని వారు తెలిపారు. పూర్తి వివరాలకు వేదిక కన్వీనర్ శ్రీరామగిరి చంద్రశేఖర్ రావును 9848779434 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యద ర్శులు శ్రీధర్‌రావు, నందిరాజు లక్ష్మినారాయణలు తెలిపారు.

## జి.వో 9 ని పునఃసమీక్షించాలి : తెలంగాణ రిపబ్లికన్ పార్టీ

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃరాజ్యాంగ సూత్రాలకు, రాజ్యాంగానికి భిన్నంగా లోప భూయిష్టంగా ఉన్న జీవో9 ని పునఃసమీక్షించాలని తెలంగాణ రిపబ్లికన్ పార్టీ సెక్రటరీ చెన్నోజు శ్రీనివాసులు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తు జారీ చేసిన జివో నెంబర్ 9 ని సవాల్ చేస్తు హై కోర్టులో జరగబోయే విచారణలో తెలంగాణ రిపబ్లికన్ పార్టీ ఇంప్లీడ్ అయినట్లు ఆయన చెప్పారు. జరగబోయే విచారణలో తమ వాదనలు వినిపించనున్నట్లు చెన్నోజు శ్రీనివాసులు, నందిగామ వెంకటేశ్, సాయికుమార్ సూర్యవంశీలు తెలిపారు.

**IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE: AT SHADNAGAR**
O.S.No. 334 of 2024
Between :
Smt. Shiva Kanya Soni, W/o Poonam Chand, Aged 53 years, Occ: House Wife, R/o Plot No 19, Tulasi Nagar, Allwin Colony, Kukatpally, Balanagar Mandal, Telangana. ...Plaintiff/Petitioner
And
Smt. Yeruva Sundari Madhumathi, W/0 Y.joseph Reddy, Aged 43 years, Occ: House Wife, R/o LIG 862, Road No 5, Behind Maharastra Bank, Colony, Kukatpally, Hyd -72
...Defendant
Respondent/Defendant, Please take notice that the plaintiffs herein have filed a suit for recovery of amount in the above said case against defendant. That the defendant should appear before this Hon'ble Court On 24-10-2025 through in-person or by pleader at 10:30 am failing which the matter will be decided according to the law.
//by order of the court//
Sd/- SEKHAR BABU.CH.V
SHIVA PRASAD K,
Advocates,
Kukatpally, Hyderabad.
Ph No. 9391168143, 9392417850.

**IN THE COURT OF THE XX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT :: HYDERABAD**
**O.S. No. 3528 of 2025**
**Between: -**
Chaganati Swathi
**.... Plaintiff**
**AND**
Thasildar
**....Defandants**
**D2 ) All Concerned**
**....Defandant .**
Please take notice that the above named petitioner/ Appellate filed appeal against you and same is pending on the file of Hon'ble XX Junior Civil Judge, City Civil Court, Hyderabad, and same is posted on 10-10-2025 at 10.30 A.M for your appearance and counter ,Therefore you are hereby requested to make your appearance either in person or through advocate duly instructed on 10-10-2025 at 10.30 A.M. before the above said Hon'ble XX Junior Civil Judge, City Civil Court, Hyderabad,failing which the matter will be heard in your absence.
**// By order of the court //**
**L.K.SHARMA & ASSOCIATES**
**Sri L.K.SHARMA**
Advocates
Office: # 18-4-463,
Opp: Sai Baba Temple,
Near State Bank of India
Shamsheergunj, Aliyabad,
Hyderabad - 500 053.
**Cell: 6281951735, 9391320030**

**IN THE COURT OF HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE, CUM II ADDL. JUDICIAL MAGISTRATE, AT: MALKAJGIRI**
O.S.NO 770 OF 2025
BETWEEN:
Setty Venkata Savi Teja
...PLAINTIFFS
A N D
The Tahsildar, Keesara Mandal, & another ...DEFENDANTS
TO
All Concerned (Defendant No.2)
PLEASE TAKE NOTICE
That the Plaintiffs filed the above Suit for declaration to declare that absolute legal heir of his deceased parents S. R. Rao and Smt. Setty Kanaka Tara, R/o. 5-95/91, Road No. 12A, P.S Rao Nagar, Keesara Mandal, Dommaiguda VTC, PO Nagaram, Medchal-Malkajgiri District, Hyderabad.
If any person/s have any objections or claims, he/she/they may appear before the above Honourable Court on 14-10-2025 at 10.30 AM either in person or through Advocate, otherwise, the matter will be decided in your absence.
By order of the Court
**Y.KRISHNA MOHAN RAO**
ADVOCATE
#105, Balaji Bhagyanagar Apartments,
Nallakunta, Hyderabad.
Counsel for the Plaintiffs
Phone No. 9866661117

**IN THE COURT OF THE HON'BLE II ADDL.JUNIOR CIVIL JUDGE-CUM- VI ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS-MM DIST AT: LB NAGAR**
O.S.NO. 1101 OF 2025
Between:
Smt.Bommakanti Padma & Others ..Plaintiffs
AND
1. Tahasildar, Uppal Mandal, Medchal Malkajgiri District.
2. All concerned ..Defendants
To,
ALL CONCERNED
NOTICE
Take notice that the Plaintiffs filed the above suit for Declaration declaring the Plaintiffs as the Legal Heirs of deceased Sri BOMMAKANTI SRINIVASA KUMAR, who died on 22.11.2019 and the suit is stands posted to 13.10.2025. If any person or persons having any Objections or Claims they may appear before the above Court on 13.10.2025 at 10.30 a.m. either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.
**G.RAJASHEKAR**
Advocate
Counsel for Plaintiffs
Ph: 9553572627

# ఐ.సి.డి.ఎస్.గోల్కొండ ప్రాజెక్టు ఆధ్వర్యంలో రాష్ట్రీయ పోషణ్ మాసం కార్యక్రమం

### వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర మహిళా కమీషన్ చైర్మన్ – షీ టీమ్ పోలీసులు






సిటీబ్యూరో,మేజర్న్యూస్ః రాష్ట్రీయ పోషణ్ మాసంను పురస్కరించుకుని మంగళవారం ఐ.సి.డి.ఎస్. గోల్కొండ ప్రాజెక్టు సి.డి.పి.ఓ. రేణుకా ఆధ్వర్యంలో గోల్కొండ బడాబజార్లోని రోజ్ గార్డెన్లో రాష్ట్రీయ పోషణ్ మాసం వేడుకలు, మహిళలు,బాలికలు ఏదుర్కొంటున్న వివిధ సామాజీక దురాచారాల వేధింపులు,వివక్షత,గృహ హింస,ఈవ్ టీజింగ్,మహిళా వేధింపులువంటి వాటిపై ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు సి.డి.పి.ఓ. రేణుకా ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్రీయ పోషణ్ మాసం కార్యక్రమంలో భాగంగా ఏఏ తినుబండారాల్లో మంచి పోషక ఆహారం లభిస్తుందో, ఏ ఏ పోషక ఆహారాన్ని తీసుకోవడంవల్ల,మహిళలు,గర్భిణీలు,బాలింతలు,బాలికలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు ఎంతో దోహదం చేస్తుందని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమీషన్ తరపునకూడా మహిళలపై వేధింపులు,గృహ హింస,వరకట్న దురాచారం,సామాజీక దురాచారాలపై కూడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ నేరెళ్ళ శారద,కమీషన్ కార్యదర్శి పద్మజ రమణలు పాల్గొని కార్యక్రమాన్ని లాంఛనంను ప్రారంభించి తగిన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ నేరెళ్ళ శారద పాల్గొని ప్రసంగిస్తూ సామాజీక దురాచారాలపై పోరాటం చేయవల్సిన అవసరం ఎంతో ఉందని,అందుకు మహిళలను,బాలికలను అవగాహన కల్పించి,వారిని జాగృత పర్చేందుకు ప్రతి ఒక్కరు నడుంబిగించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా కమీషన్కు వచ్చే అన్ని ఫిర్యాదులపై వెంటనే స్పందించి, బాధితులకు తగిన న్యాయం చేరూస్తుందన్నారు. కమీషన్ కార్యదర్శి పద్మజ రమణ ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి,వారి రక్షణకోసం పెద్దపీఠం వేసిందని,మహిళలపై దాడులు,వేధింపులు,వరకట్న వేధింపులకు గురిఅయిన బాధితులకు కమీషన్ పూర్తిగా అండగా నిలిచి,వారికి తగిన న్యాయం చేకూరుస్తుందన్నారు. మహిళా భద్రతా విభాగం షీ టీమ్ తరపున మహిళా అధికారిణి మాట్లాడుతూ గృహ హింస,ఈవ్ టీజింగ్,మహిళా వేధింపులకు గురిఅయిన వారికి షీ టీమ్స్ బాధితులకు రక్షగా నిలిచి,వారికి అండగా నిలుస్తుందన్నారు. బాధితులు తమకు జరిగిన అన్యాయం గురించే నేరుగా షీ టీమ్ పోలీసులను సంప్రదించవచ్చన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు లెవల్లో అంగన్వాడి టీచర్లు స్వయంగా తయారు చేసిన పోషక ఆహారంకు సంబంధించిన పలు తినుబండరాలను కార్యక్రమంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్అయేశా,షీ టీమ్ ,పోషణ్ అభియాన్ జిల్లా కో–ఆర్డనేటర్ భరత్,డి.హెచ్.ఈ.డబ్ల్యు. అధికారులు,సి.డి.పి.పి. రేణుక, ప్రాజెక్టు సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు,మహిళలు,బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# హిందీ ప్రచార సభ ఉచిత అవగాహన సదస్సుకు విశేష స్పందన



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హిందీ ప్రచార సభ హైదరాబాద్, యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ల సంయుక్త ఆధ్వర్యంలో హిందీ ప్రచారసభ హైదరాబాద్ ప్రాంగణంలో నిర్వహించిన ఫ్యాషన్ డిజైన్, బ్యూటీషన్ మరియు మగ్గం వర్క్స్ ఫ్రీ డెమో ఉచిత అవగాహన సదస్సుకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా హిందీ ప్రచార సభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్. గైబువల్లి మాట్లాడుతూ, 1935వ సంవత్సరంలో స్థాపించబడిన హిందీ ప్రచారసభ హైదరాబాద్ నాటి నుంచి నేటి వరకు లక్షల మంది విద్యార్థులకు హిందీ భాషను నేర్పించడంతో పాటు వేల మంది విద్యార్థులను ప్రభుత్వ , ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో హిందీ టీచర్లుగా ఉద్యోగ, ఉపాధి పొందుచున్నారని తెలిపారు. ప్రస్తుతం హిందీ ప్రచారసభ హైదరాబాద్ ద్వార అభ్యర్థులకు స్పోకెన్ హిందీతో పాటు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కోర్సులైన ఫ్యాషన్ డిజైన్, బ్యూటీషన్ మరియు మగ్గం వర్క్ 3 నెలల కోర్సులను ఈ నెల 23వ తేదీ నుండి ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఇంటర్, డిగ్రీ, పీజీ తదితర కోర్సులను చదువుతున్న విద్యార్థినులు, గృహిణులు ఈ అవకాదాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ ఎలిజబెత్ రాణి, బ్యూటీషన్ ప్రేమ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కోర్సుల సిలబస్, నేర్చుకునే విధానం, ఈ కోర్సుల వలన మహిళలు స్వశక్తిగా బ్రతికే అవకాశము గురించి వివరంగా తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా ట్రైనర్స్ ఎలిజిబెత్ రాణి, ప్రేమ, ప్రముఖ ఆర్థిక సలహాదారుడు ధీరజ్, ప్రముఖ హిందీ సాహిత్యకారుడు డా? సాదిక్ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమములో హిందీ ప్రచార సభ హైదరాబాద్ న్యాయ సలహాదారులు ప్రముఖ న్యాయవాది జె. వెంకటరామ్ నరసింహా రెడ్డి, కోశాధికారి గిరిధర్ రావు, విశేషధికారి శృతికాంత్ భారతి, తెలంగాణ హిందీ ప్రచార సభ అధ్యక్షుడు రామచందర్, రిజిస్ట్రార్ డా? శంకర్ సింగ్ ఠాగూర్, ఆఫీసు సెక్రటరీ కె. వెంకటేశ్వర్, నామ్దేవ్ వాగ్మోడె, శివలింగం మాయ, ప్రముఖ ఆర్థిక సలహాదారుడు ధీరజ్, ప్రముఖ సాహిత్యకారుడు డా? సాదిక్, ప్రముఖ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కోర్సుల ట్రైనర్స్ ఎలిజిబెత్ రాణి, ప్రేమ, విద్యార్థినిలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నందికంటి శ్రీధర్ను కలిసిన కాలనీ వాసులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బీఆర్ఎస్ మల్కాజిగిరి నియోజకవర్గం సీనియర్ నేత, ఎంబీసీ రాష్ట్ర కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ నందికంటి శ్రీధర్ ను మంగళవారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని న్యూ వెంకటేశ్వర నగర్ కాలనీ వాసులు మర్యాద పూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సూర్యప్రకాశ్, యాదగిరి, శ్రీనివాస్, మల్లేశం, స్వామి, సత్తి, వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు

## జలమండలిలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

### వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎండి అశోక్ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) జలమండలిలో వాల్మీకి మహర్షి జయంతి నిర్వహించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎండీ అశోక్ రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్, ఉన్నతాధికారులు హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాలతో నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్లు సుదర్శన్, శ్రీధర్, పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, డైరెక్టర్ ఆపరేషన్స్–1 వినోద్ భార్గవ, సీజీఎంలు తదితరులు పాల్గొన్నారు.

## మాగంటి సునీతని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ కార్పొరేటర్లు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగరవేయాలని బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆకాంక్షించారు. మంగళవారం యూసఫ్ గూడా కార్పొరేటర్ రాజ్కుమార్ పటేల్, వెంగళరావు నగర్ కార్పొరేటర్ దేదీప్య విజయ్, సీతాఫల్ మండి కార్పొరేటర్ సామల హేమ, అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి, బుద్ధ నగర్ కార్పొరేటర్ కంది శైలజలు జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత ని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పూల మొక్కను అందించి శాలువాతో సత్కరించి జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో అఖండ మెజార్టీతో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## రవీందర్ నగర్లో పరిమితులు మించి నిర్మాణాలు





సీతాఫలమండి, మేజర్ న్యూస్: రవీందర్ నగర్లో సీతాఫలమండి ఫ్లైఓవర్ పక్కనే పరిమితులు లేని పెంట్ హౌస్ వెనకనే ప్రభుత్వ అనుమతులను పక్కన పెట్టి ఇష్టానుసారంగా నిర్మాణం కొనసాగిస్తున్నారు. సుమారు 10 ఫీట్లు కూడా లేని రోడ్డు ఆనుకొని పరిమితులు మించి నిర్మాణాలు కొనసాగిస్తున్నారని స్థానికులు ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# బాలు పాటకు బ్రహ్మరథం!!



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః రవీంద్రభారతి ప్రాంగణంలో బాలు విగ్రహం పెట్టాలని ప్రభుత్వం సంకల్పించడం గొప్ప విషయమని 'వంశీ'రామరాజు హర్షం వ్యక్తం చేసారు. కంట్లూరు లోని ఘంటసాల గుడిలో ఎస్పీ బాలు విగ్రహాన్ని పెడ్తున్నామని పేర్కొన్నారు.ఘంటసాల విగ్రహం ప్రక్కన బాలు విగ్రహం పెట్టాలనుకోవడం హర్షణీయమని సినీ ప్రముఖులు 'భారవి' అన్నారు. బాలు బ్రహ్మోత్సవాలను రానున్న రోజుల్లో నిర్వహించుకోవాలనేఆశాభావాన్ని భారవి వ్యక్తం చేసారు. భారవి సూచనలకు స్పందిస్తూ రానున్న డిసెంబర్ 15న 'బాలు బ్రహ్మోత్సవాలను' 7రోజుల పాటు నిర్వహిస్తామన్నారు 'వంశీ'రామరాజు. 'కళారవిందం' –సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో 'బాలు పాటకు' బ్రహ్మరథం శీర్షికన పాటల విభావరి త్యాగరాయగానసభలో నిర్వహించారు.సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీరామ్ కుమార్, గాయని భార్గవి నాగరాజు,రవిశంకర్,నాగేందర్ ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. 'వంశీ'రామరాజు,సినీ ప్రముఖులు భారవి, దైవజ్ఞశర్మ,గాంధీ, ఎం.విశ్వనాథ్లు అతిథులుగా హాజరయ్యారు.

# శ్రీనివాసపురంలో జనరంజకంగా సాగిన పౌరాణిక పద్య నాటకం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:శ్రీ దేవీ నవరాత్రుల వరవడిని పురస్కరించుకొని బి.ఎన్.ఆర్ ( బాబు ) ఆర్ట్స్ వారిచే తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ వారి సహకారంతో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, శ్రీ విజయదుర్గ మహిళా మండలి వెల్ఫేర్ అసోసియేషన్ శ్రీనివాసపురం వారి సహాయ సహకారాలతో వనస్థలిపురం శ్రీనివాసపురం వెల్ఫేర్ అసోసియేషన్ కళా ప్రాంగణంలో శ్రీ కృష్ణ రాయభారం పౌరాణిక పద్య నాటక ప్రదర్శన జరిగింది. సెప్టెంబర్ 25 వ తేదీ గురువారం సాయంత్రం విశేసంగా హాజరైన ప్రేక్షకుల మధ్య జరిగిన ఈ నాటక ప్రదర్శన ఆద్యంతం ఆహుతులను అలరించింది. నాటక ప్రదర్శనలో శ్రీ కృష్ణుడుగా ఏటూరి హరినాద్, అర్జునుడుగా మట్టపర్తి నమఃశివాయ, దుర్యోధనుడుగా సిహెచ్. బాలనాగేశ్వర్‌రావు, ధర్మరాజుగా సిహెచ్.బి.ఎన్ రావు, భీముడుగా వి. సూర్యప్రకాష్, నకులుడుగా వి.ఎల్. నరసింగరావు, సహదేవుడుగా సిహెచ్.వి.ఆర్.కె మూర్తి, సాత్యకిగా వి.బి.జి తిలక్ లు నటించి మెప్పించారు. స్వర్గీయ తిరుపతి వెంకటకవులు మూల రచన చేసిన ఈ నాటక ప్రదర్శనకు



రంగస్థల అనుసరణ, కూర్పు, దర్శకత్వం వి. సూర్యప్రకాష్ వహించారు. సిహెచ్‌బిఎన్ రావు నిర్వహణ, సిహెచ్‌విఆర్‌కె మూర్తి సహకారం అందించారు. ఎస్. భాస్కర్‌రావు హార్మోనియం, పవన్ డోలక్, పరమేష్ అండ్‌పార్టీ మేకప్, సురేష్ వీడియో, నాగరాజు రంగోద్దీపనం చేయగా ఎల్. బుగ్గయ్య, వి.పి.కె బసవయ్యలు సహకారం అందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కళాకారులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# నూతన సిసి రోడ్ పనులను ప్రారంభించిన కార్పొరేటర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఐఎస్ సదన్ డివిజన్లోని లక్ష్మీ నగర్ కాలనీలో మంగళవారం 12.50 లక్షల వ్యయంతో నూతన సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ మాట్లాడుతూ నాణ్యత ప్రాణాలికతో పనులను చేయాలని ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారికి కాంట్రాక్టర్ లకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్ రెడ్డి, ఇంజనీరింగ్ ఏఈ శిరీష, మరియు కాలనీ కమిటీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, బాలకృష్ణ, సామ్ సురేందర్, ప్రఫుల్ కుమార్,కృష్ణయ్య, మోహన్ రావు, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

# దుస్తులను విరాళంగా ఇద్దాం - దీపావళిని అర్థవంతంగా చేద్దాం

**వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన గీతం స్టూడెంట్ లైఫ్ డైరెక్టరేట్**

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఇవ్వడంలో ఆనందం ఉందని, దుస్తులను విరాళంగా ఇవ్వడం ద్వారా ఈ దీపావళిని అర్థవంతంగా, స్ఫూర్తిదాయకంగా మారుద్దామని హైదరాబాదు, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ పిలుపునిచ్చింది. శ్రేయస్సు కోసం దుస్తుల అలమార (వార్డ్ రోబ్ ఫర్ వెల్ నెస్) ఇతివృత్తంగా, స్టూడెంట్ లైఫ్ డైరెక్టరేట్ ఆలోచనాత్మక దుస్తుల విరాళ కార్యక్రమం ద్వారా కాంతి, ఆశను వ్యాప్తి చేయడానికి విద్యార్థులను వారి హృదయాలను, దుస్తుల అలమార (వార్డ్ రోబ్)లను తెరవమని ఆహ్వానిస్తోంది. వస్త్రనోవా, చరైవేతి అనే రెండు ఉత్సాహభరితమైన విద్యార్థి క్లబ్ ల సహకారంతో, ఈ కార్యక్రమాన్ని అక్టోబరు 7 నుంచి 9వ తేదీ వరకు గీతం ప్రాంగణంలోని కేఫ్ కనెక్షన్స్ లో నిర్వహిస్తున్నారు. తమ సున్నితమైన దుస్తులను %-% చొక్కాలు, జాకెట్లు, లేదా మరొకరికి ఓదార్పు, గౌరవాన్ని తీసుకురాగల ఏదైనా వస్త్రాలను దానం చేయమని గీతం విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. 'ప్రతి వస్త్రం ఒక కథ చెబుతుంది %-% దానిని పంచుకున్నప్పుడు, అది వేరొకరి జీవితంలో వెచ్చదనాన్ని ఇస్తుంది' అని నిర్వాహకులు




అభిప్రాయపడ్డారు. 'ఈ దీపావళికి దయను ట్రెండ్ గా మార్చి, అర్థవంతంగా చేద్దాం %-% ప్రకాశాన్ని వ్యాప్తి చేద్దాం' అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా సానుభూతి, సమాజ సంరక్షణ, స్థిరమైన జీవన సంస్కృతిని గీతం పెంపొందించడంతో పాటు కరుణామయ చర్యల ద్వారా ప్రకాశవంతమైన దీపాలను వెలిగించేలా విద్యార్థులను ప్రోత్సహిస్తోంది.

# మిధానిలో డైరెక్టర్‌గా పదవిట్టన్ బాబు



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: మిశ్ర ధాతు నిగమ్ లిమిటెడ్ (మిధాని)డైరెక్టర్ (ఉత్పత్తి, మార్కెటింగ్)గా పదవిట్టన్ బాబు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. పదవిట్టన్ బాబు ఒక మెటలర్జికల్ ఇంజనీర్‌గాను, ప్రత్యేక స్టీల్స్, సూపర్ అల్లాయ్స్, టైటానియం మిశ్రమ లోహాలు వంటి ప్రత్యేక లోహాలు మరియు మిశ్రమ లోహాల రంగంలో మూడు దశాబ్దాలకు పైగా విశేష అనుభవం కలిగి ఉన్నారు. ఆయన చెన్నైలోని మద్రాస్ విశ్వవిద్యాలయం నుండి మెటలర్జికల్ ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీని, అలాగే హైదరాబాద్‌లోని డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నుండి ఎంబీఏ పట్టాను పొందారు. ఆయన 1997లో మిధానిలో చేరి, మార్కెటింగ్, ఉత్పత్తి, వ్యూహాత్మక ప్రణాళిక వంటి విభాగాల్లో కీలక పాత్రలు పోషించారు. మార్కెటింగ్ రంగంలో, ఆయన కొత్త మార్కెట్లను అభివృద్ధి చేయడంలో, ఎగుమతు లను పునరుద్ధరించడంలో, కస్టమర్ నిశ్చితార్థాన్ని బలోపేతం చేయడంలో ఏరోస్పేస్, రక్షణ, శక్తి పారిశ్రామిక అనువర్తనాలు వంటి కీలక రంగాల్లో ప్రముఖ కస్టమర్లతో దీర్ఘకాలిక సంబంధాలను నెలకొల్పడంలో కీలక పాత్ర వహించారు. ఉత్పత్తి నిర్వహణ, ప్రక్రియ హామీ వ్యాపార అభివృద్ధి రంగాల్లో ఆయన నైపుణ్యం, ప్రత్యేక లోహాలు మిశ్రమ లోహాల విభాగాల వృద్ధికి గణనీయంగా తోడ్పడింది.

# 732 ఫార్మసీ ఆఫీసర్స్ ప్రొవిజినల్ మెరిట్ లిస్ట్ విడుదల చేయాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మెడికల్, హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు చైర్మన్ గోపి కాంత్ రెడ్డి ను మంగళవారం తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో కలిసి 732 ఫార్మసీ ఆఫీసర్స్ పోస్ట్స్ ప్రొవిజనల్ మెరిట్ లీస్ట్ విడుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయనకు వినతి పత్రం అందజేసి సమస్యలపై దాదాపు ఒక గంట సమయం చర్చించారు. కోర్ట్ నుండి ఎటువంటి స్టే ఇవ్వనందున వెంటనే రిజల్ట్స్ ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ .. డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ నుండి పూర్తి నివేదిక రాగానే ప్రభుత్వానికి పంపించి, అక్కడ నుంచి పర్మిషన్ తీసుకుని కోర్ట్ కు సబ్మిట్ చేసి రిజల్ట్స్ ప్రకటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల శరత్ బాబు, స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ జాలిగామ అశోక్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఏ. వి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# మలైకా అరోరా ర్యాంప్ వాక్‌తో మెరిసిన "డెక్కన్ డెర్బీ 2025"



సోమాజిగూడ/మేజర్ న్యూస్: రేస్2విన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ రేస్ క్లబ్‌లో నిర్వహించిన డెక్కన్ డెర్బీ 2025 ఫ్యాషన్ మరియు రేసింగ్ మేళవింపుతో మెరిసింది. ప్రముఖ డిజైనర్ జంట రోహిత్ గాంధీ %-% రాహుల్ ఖన్నా తమ కొత్త కలెక్షన్ లి"ఫ్యాషన్ ఇన్ ఇట్స్ ప్యూరెస్ట్ ఫార్మ్"లిను ఆవిష్కరించగా, మలైకా అరోరా షోస్టాపర్‌గా ర్యాంప్‌పై ఆకట్టుకున్నారు.

ఈ వేడుకలో అర్జున్ బజ్వా, రెజీనా కసాండ్రా, అవంతిక మిశ్రా, రోహిత్ ఖండెల్వాల్ తదితరులు పాల్గొని సాయంత్రం గ్లామర్‌ను పెంచారు. రేస్2విన్ ఫౌండేషన్ స్థాపకుడు వై. గోపి రావు ఫౌండేషన్ చేపడుతున్న గుర్రాల సంక్షేమం, ప్రాథమిక విద్య, సామాజిక అభివృద్ధి కార్యక్రమాలపై తన దృష్టిని వెల్లడించారు."డెక్కన్ డెర్బీ 2025" రేసింగ్, ఫ్యాషన్, సేవాతత్పరత ఆల్ ఇన్ వన్ ప్లాట్లిఫారం గా నిలిచి , హైదరాబాద్ సాంస్కృతిక క్యాలెండర్‌లో మరో మైలురాయిగా నిలిచిందన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

**శ్రీ కృష్ణానగర్ కాలనీలో సిసి రోడ్డు, డ్రైనేజీ పనుల పరిశీలనలో వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మా యాదవ్**

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:వనస్థలిపురం డివిజన్ పరిధిలోని శ్రీ కృష్ణానగర్ కాలనీలో జరుగుతున్న సిసి రోడ్డు, డ్రైనేజీ పనులను కాలనీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మా యాదవ్ పరిశీలించారు. కాలనీలో అభివృద్ధి పనుల మంజురుకు సహకరించిన టి పిసిసి ప్రచార కమిటి చైర్మన్, ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మధు యాష్కి గౌడ్‌కు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఈ సందర్భంగా కుట్ల నర్సింహ్మా యాదవ్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణానగర్ కాలనీ జనరల్ సెక్రటరీ నాగిళ్ల వెంకటేష్, ఉపాధ్యక్షుడు యాదగిరిరావు, సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డి, అంజయ్య, శ్రీనివాసరావు, లింగమయ్య, శేఖర్‌గౌడ్, అశీష్‌రెడ్డి పాల్గొన్నారు.



# వాల్మీకి జీవితం ఆదర్శప్రాయం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఎల్.బి స్టేడియంలో వాల్మీకి జయంతి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ, భారతీయ సాహిత్యంలో ఆదికావ్యం 'శ్రీమద్రామాయణం'ను రచించిన వాల్మీకి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు. పుట్టుకతో ఎవరు మహనీయులు కాదని, మనం అనుసరించే మార్గమే మన స్థాయిని నిర్ణయిస్తుందని వాల్మీకి జీవన చరిత్ర నిరూపించిందని ఆయన పేర్కొన్నారు. 24 వేల సంస్కృత శ్లోకాలతో, నాలుగు లక్షల 82 వేల పదాలతో సృష్టించిన రామాయణం మాతృధర్మం, రాజధర్మం, పుత్రధర్మం, మిత్రధర్మం, పతివ్రత ధర్మం వంటి జీవిత సత్యాలతో నిండిపోయిందని తెలిపారు. ప్రజాభ్యుదయం, సత్పరిపాల పరిపాలన, యుద్ధనీతులు, రాజనీతి, సంభాషణా చతురత వంటి విలువలను రామాయణం లోకానికి అందించిందని అన్నారు. అటువంటి మహత్తర కావ్యాన్ని సృష్టించిన వాల్మీకి మహర్షికి ప్రతి ఒక్కరూ చేతులెత్తి వందనం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి, అసిస్టెంట్ డైరెక్టర్లు కె.ఆర్. బట్లర్, కళ్యాణి, పి.ఆర్.ఓ కాలేరు సురేష్, కోచ్‌లు, సిబ్బంది, నాలుగో తరగతి ఉద్యోగులు పాల్గొన్నారు.

# వేగంగా వరద నివారణ పనులు

- స్వార్థ ప్రచారాలు నమ్మవద్దు
- మాన్సూన్ సిబ్బంది సేవలు భేష్
- లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి





కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :గ్రీన్‌పార్క్ కాలనీలో కాలనీ సభ్యులు అధికారుల పర్యవేక్షణలో పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. గత 15 రోజులుగా దసరా సెలవుల కారణంగా పనులు కొంత ఆలస్యమయ్యాయి. అయినప్పటికీ, కార్పొరేటర్ ధర్పల్లి ప్రతిరోజూ కాలనీకి వచ్చి ప్రజల సమక్షంలో అధికారులతో కలిసి పనులు చేయిస్తున్నారు. హైదరాబాదు మాన్సూన్ విభాగం సిబ్బంది కూడా నిరంతర%శీ% పనిచేస్తూ ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. జరుగుతున్న పనులకు సంతోషం వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు ఇది స్వార్థ రాజకీయాలు చేసే నాయకుల పని కాదు%శా% నిజంగా ప్రజల కోసం పనిచేసే నాయకుడి పని ఇలాగే ఉంటుందని అభిప్రాయ వ్యక్తం చేశారు. కార్పొరేటర్ ధర్పల్లి మాట్లాడుతూ ఇంకా నాలుగు గంటలు నిరంతరంగా పనులు జరిగితే వరద నీరు తగ్గిపోతుంది. అధికారులు, సిబ్బంది కష్టాన్ని గౌరవించాలి. వారిని అవమానించడం తగదు. కొంతమంది తమ స్వార్థం కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారనీ, ప్రజలు గమనించాలని కోరారు.

## కాగ్నిజెంట్ హైదరాబాద్ క్యాంపస్‌ను సందర్శించిన ఫార్ములా వన్ డ్రైవర్ లాన్స్ స్ట్రోల్



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రముఖ ఐటీ సేవల సంస్థ కాగ్నిజెంట్ హైదరాబాద్ జీవీఆర్ క్యాంపస్‌ను సోమవారం ఆస్టన్ మార్టిన్ అరాంకో ఫార్ములా వన్ టీమ్ డ్రైవర్ లాన్స్ స్ట్రోల్, డ్రైవర్ అంబాసిడర్ పెడ్రో డే లా రోసా సందర్శించారు. ఈ కార్యక్రమం 'సెలబ్రేటింగ్ కాగ్నిజెంట్' పేరుతో ఆరు నెలలపాటు జరుగుతున్న క్రీడా, సాంస్కృతిక వేడుకలలో భాగంగా జరిగింది. ఫార్ములా 1కు 2021లో ఆస్టన్ మార్టిన్ తిరిగి ప్రవేశించినప్పటి నుంచి కాగ్నిజెంట్ భాగస్వామ్యంగా, టీమ్ డిజిటల్ మార్పు దిశగా ముందుకు సాగేందుకు కీలకపాత్ర పోషిస్తోంది. ఈ సందర్భంగా లాన్స్, పెడ్రోలు కాగ్నిజెంట్ నాయకత్వాన్ని కలుసుకుని, వందలాది సహచరులతో మమేకమయ్యారు. భవిష్యత్‌లో ఫార్ములా వన్ క్రీడల రూపురేఖలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. "కాగ్నిజెంట్ కార్యాలయాన్ని సందర్శించి, సహచరులను కలుసుకోవడం సంతోషకరం. ఆతిథ్యం ఎంతో హృదయపూర్వకంగా అనిపించింది," అని లాన్స్ స్ట్రోల్ పేర్కొన్నారు. ఈ వేడుకలో భాగంగా కాగ్నిజెంట్ తన అవుట్‌రీచ్ ప్రోగ్రామ్ ద్వారా మూడు సంస్థల విద్యార్థి బృందాలతో వర్చువల్ హాకథాన్ నిర్వహించింది. సృజనాత్మక పరిష్కారాలను అంది ంచిన రెండు బృందాలు వైజాగ్ వాలంటీర్స్ అసోసియేషన్‌కు చెందిన 'టీమ్ ఆస్క్ అలెన్స్', కలాం డ్రీమ్ ల్యాబ్స్‌కు చెందిన 'ఇన్ఫినిటీ లూపర్స్' విజేతలుగా నిలిచి నగదు బహు మతులు గెలుచుకు న్నాయి. వారికి లాన్స్, పెడ్రోలతో ప్రత్యేక సమావేశం అవకాశం కల్పించారు. "లాన్స్‌తో జరుపుకోవడం మా సహచరులకు గర్వకారణం. ఈ భాగస్వామ్యం భవిష్యత్తులో మరిన్ని అవకాశాలకు దారితీస్తుంది," అని కాగ్నిజెంట్ ఇండియా చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ రాజేష్ వారియర్ తెలిపారు.

## నిర్మాణ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌ను వినియోగిస్తున్నాం

### ఇంపెరో సంస్థ అధినేత విజయ్ వరుణ్‌రెడ్డి



సోమాజిగూడ/మేజర్ న్యూస్:నిర్మాణం రంగంలో సైతం తాము ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌ను వినియోగించి వినియోగదారుల ఆలోచనలకు రూపాన్ని ఇస్తున్నామని ఇంపెరో సంస్థ అధినేత విజయ్ వరుణ్‌రెడ్డి అనుగుల తెలిపారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అమెరికాలోని అరిజోనా స్టేట్‌లో తాము నిర్మించబోయే నూతన ప్రాజెక్ట్ వివరాలను వెల్లడించారు. నిర్మాణ రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు వచ్చాయని ప్రతిరోజూ ఏదో ఒక కొత్త పద్ధతుల్లో వస్తూనే ఉన్నాయని ట్రెండ్‌కు తగినట్లుగా టెక్నాలజీని వినియోగించుకుంటూ ముందుకు సాగాల్సిన పరిస్థితులు ఉన్నాయని ఆయన తెలిపారు. ఇంపెరో సంస్థ అరిజోనా స్టేట్‌లో నిర్మించబోయే ప్రాజెక్ట్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌లో ఎక్కువగా పచ్చదనానికి ప్రాధాన్యతనివ్వడంతో పాటు అధునాతన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.

## ట్రాన్స్ జెండర్ హిజ్రాల హక్కులు ,బాధ్యతలు గుర్తించాలి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ,ట్రాన్స్ జెండర్ల సమస్యలను హక్కులను ప్రభుత్వాలకు అర్థం చేయించాలని , హక్కుల కోసం పోరాడుతూనే ప్రజలతో బాధ్యతగా వ్యవహరించాలని భయం ,బాధ్యత రెండిటిపై అవగాహన కోసం సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లి హైదరాబాద్ లో ట్రాన్స్ జెండర్లు హిజ్రాలు రాష్ట్ర సదస్సు జరిగింది ఈ సదస్సు కు అల్ ఇండియా ట్రాన్స్ జెండర్ల యాక్టివిస్ట్ రచన ముద్రబోయిన తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు పత్రిక విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ .. తెలంగాణ లోని హిజ్రాలు ట్రాన్స్ జెండర్లు సుమారు 3 లక్షల మంది ఉన్నారని వారి సమస్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పరిష్కరించాలని కోరుతున్నారు విద్య వైద్యం ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు గృహనిర్మాణం, కమ్యూనిటీ హాల్స్ నిర్మించాలని డిమాండ్ చేశారు దేశంలో పుట్టిన ప్రతి వ్యక్తికి సమానమైన హక్కులు ఉండాలని మన రాజ్యాంగం చెపుతుంది ఆడ మగకు మాత్రమే కాదు హిజ్రాలు ట్రాన్స్ జెండర్లు కు గుర్తించాలని సూచించారు హిజ్రాలు, ట్రాన్స్ జెండర్ల సదస్సు లో సాధించిన హక్కులు ప్రజల పట్ల బాధ్యత పై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ హిజ్రా, ట్రాన్స్ జెండర్ల అసోసియేషన్ అధ్యక్షురాలు మోనాలిసా మాట్లాడుతూ హిజ్రాలు ట్రాన్స్ జెండర్ లు అంటే అడుక్కోవడం వ్యభిచారం చేయడమేనా మనుషుల్లా మమ్మల్ని గుర్తించండి హిజ్రాల సముదాయం కమ్యూనిటీ హాల్స్ నిర్మించాలి తెలంగాణ ట్రాన్స్ జెండర్ పర్సన్స్ ప్రొటెక్షన్ రైట్స్ వెంటనే అమలు చేయాలి అని అన్నారు %జాశీష% నాయకురాలు సంధ్య సామాజిక వేత్తలు కొండవీటి సత్యవతి,సజయా గార్లు మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్లు ప్రజలను అర్థం చేసుకోవాలి ట్రాన్స్ జెండర్ సమస్యలను ప్రభుత్వాలు గుర్తించాలి లింగమార్పిడి చేసుకోవడానికి అవసరమైన సహాయం ప్రభుత్వాలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు దేశంలో హిజ్రాలు ట్రాన్స్ జెండర్లు అరువనీలు తిరునంగీలు జోగప్పలు శివసత్తులు ఇలా ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్కలా పిలుస్తారు వీరందరికీ సమాన హక్కులు కల్పించాలని కోరారు తెలంగాణ లో ప్రత్యేక సర్వేలు చేసి హక్కులను గుర్తించి ఆర్థిక సహకారం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో ట్రాన్స్ జెండర్ 60 మంది గురువులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సంఘమిత్ర, సోనీ,మనోరమ, ప్రియా,శిల్ప,ప్రేమమ్మ,శోభ, సమీరా, యాస్మిన్,సోనారథోడ్, శ్రావణి సమంత, చిట్టి,నందన తదితరులు పాల్గొన్నారు అతి త్వరలో ట్రాన్స్ జెండర్ హిజ్రాల కల్చరల్ ఫెస్ట్ 2025 నవంబర్ చివర్లో నిర్వహించి తమ ప్రతిభ పాటవాలు సమాజానికి తెలియజేయాలని తీర్మానించారు

## ఇండియన్ స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఆధ్వర్యంలో "ఆర్కిటెక్చర్ రంగం పై క్రియేటివ్ మీడియా ప్రభావం" అనే అంశంపై జాతీయ సదస్సు




సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఇండియన్ స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఆధ్వర్యంలో "ఆర్కిటెక్చర్ రంగం పై క్రియేటివ్ మీడియా ప్రభావం" అనే అంశంపై జాతీయ సదస్సు ఐసీఎఫ్ఏయా విశ్వవిద్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఐసీఎఫ్ఏయా గ్రూప్ వైస్ చాన్సలర్ డా. విష్ణు ప్రియారెడ్డి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ం "ప్రస్తుతం ఆర్కిటెక్చర్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోంది. సృజనాత్మక ఆలోచనలు, సాంకేతిక పరిజ్ఞానం కలగలిపి కొత్త నిర్మాణ శైలులను సృష్టించడం ద్వారా భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే రూపకల్పన చేయడం అవసరం" అని తెలిపారు.సదస్సులో ముఖ్య అతిథిగా హైదరాబాదు కేంద్రంగా ఉన్న అనేక ఆర్కిటెక్చర్ సంస్థల నిపుణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసిద్ధ ఆర్కిటెక్ట్ డా. శ్రీనివాస్ మాట్లాడుతూ ం "క్రియేటివ్ మీడియా ఆర్కిటెక్చర్ రంగంలో ప్రాధాన్యం పెరుగుతోంది. విద్యార్థులు నూతన సాంకేతికతలపై అవగాహన పెంచుకోవాలి" అన్నారు. ఈ సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు ప్రాక్టికల్ సెషన్స్, ఇంటరాక్టివ్ వర్క్‌షాప్‌లు నిర్వహించబడ్డాయి. కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థుల ప్రాజెక్టులు, మోడల్స్ ప్రదర్శించబడ్డాయి.సదస్సు విజయవంతం కావడానికి ఐసీఎఫ్ఏయా స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ డా. సుజాత, ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థులు విశేషంగా కృషి చేశారు.

# ప్రత్యేక రైలులో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల యాత్ర

**- తమిళనాడు, కేరళలోని దేవాలయాలు, పంచ ద్వారక, మహాదేవ్, జ్యోతిర్లింగాల దర్శనం**

**- ఒక యాత్ర నవంబర్ 16, ఇంకో యాత్ర 26వ తేదీన ప్రారంభం**




సోమాజిగూడ/మేజర్ న్యూస్: : ప్రత్యేక రైలులో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల యాత్ర ఈ నవంబర్లో ప్రారంభించనున్నామని భారతీయ రైల్వేస్ భారత్ గౌరవ ట్రైన్, సౌత్ స్టార్ రైల్ డైరెక్టర్ విఘ్నేష్ తెలిపారు. ఈ మేరకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రత్యేక పర్యాటక రైలులో తమిళనాడు, కేరళలో ఉన్న దేవాలయాలు, పంచ ద్వారక, మహాదేవ్, జ్యోతిర్లింగాలు దర్శించుకునే అవకాశం కలదన్నారు. ఈ యాత్రలో ఒక యాత్ర నవంబర్ 16వ తేదీన, ఇంకో యాత్ర 26వ తేదీన ప్రారంభం కానుందన్నారు. ఇండియన్ రైల్వే, మొదటి భారత్ గౌరవ్ రైలు, సౌత్ స్టార్ రైల్, అతిపెద్ద టూరిస్ట్ రైలు ఆపరేటర్ టూర్ టైమ్స్ ఈ యాత్ర చేపట్టిందన్నారు. ఈ ప్రత్యేక పర్యాటక రైలు ఐఆర్సీటీసీ వెబ్సైట్లో అందుబాటులో లేదన్నారు. రిజర్వేషన్ల కోసం టూర్ టైమ్స్ను నేరుగా 93550 21516 నెంబర్లో సంప్రదించాలన్నారు. ఆన్లైన్లో కూడా బుక్ చేసుకోవచ్చన్నారు. అందుకోసం %ఇఇఇ.శిబితీఅఎవం.అఅ% సందర్శించాలన్నారు. తమిళనాడు, కేరళ దేవాలయాల యాత్ర నవంబర్16వ తేదీన ప్రారంభం అవుతుందన్నారు. ఈ యాత్రలో తిరుకడైయూర్, చిదంబరం, అరుణాచలం, తిరుచ్చి, తంజావూరు, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, తిరువనంతపురం, చొట్టనిక్కర, గురువాయూర్ కలవన్నారు. పదకొండు రోజుల ఈ యాత్రకు సెకండ్ స్లీపర్ రూ.19,950, థర్డ్ ఏసీ రూ.29,750, సెకండ్ ఏసీ రూ.37,750, ఫస్ట్ ఏసీ రూ.42,950 చార్జీలు ఉన్నాయన్నారు. ప్రదోషం నాడు చిదంబర నటరాజుని దర్శనం, మాస శివరాత్రి నాడు అరుణాచల శివుని దర్శనం, అమావాస్య నాడు కావేరి నది ఒడ్డున పిండ తర్పణం చేసుకోవచ్చన్నారు. పంచ ద్వారక, మహాదేవ్, జ్యోతిర్లింగాల యాత్ర నవంబర్ 26వ తేదీన ప్రారంభం కానుందన్నారు. ఈ యాత్రలో పంచ ద్వారకతో పాటు నిష్కలంక మహాదేవ్, జ్యోతిర్లింగాల దర్శనం ఉంటుందన్నారు. ఇందులో ద్వారక, డాకోర్ ద్వారక, నాథ్ ద్వారక, కంక్రోలి ద్వారక, బేట్ ద్వారక, సోమనాథ్, నాగేశ్వర్, సోమనాథ్, నాగేశ్వర్, నిష్కలంక మహాదేవాలయంతో పాటు యాదగిరి, స్టాట్యూ అఫ్ ఈక్విటీ, స్టాట్యూ అఫ్ యూనిటీ ఉంటాయన్నారు. పది రోజుల ఈ యాత్రకు థర్డ్ ఏసీ రూ.41,150, సెకండ్ ఏసీ రూ. 53,250, ఫస్ట్ ఏసీ రూ. 63,000 చార్జీలు కలవన్నారు. మోక్షదా ఏకాదశి నాడు ద్వారకాధీశుని దర్శనం ఉంటుందన్నారు. ఇండియన్ రైల్వేస్, భారత్ గౌరవ్ సౌత్ స్టార్ రైలును టూర్ టైమ్స్ నడుపుతుందన్నారు. ఇప్పటి వరకు ఈ పర్యాటక రైలు 2,42,993 కిలోమీటర్లు ప్రయాణించిందన్నారు. 21,130 మంది ప్రయాణికులను దేశంలోని వివిధ ప్రాంతాలను, వివిధ గమ్యస్థానాలను సందర్శింపజేసిందని తెలిపారు. ఈ ప్యాకేజీలో భారతీయ రైల్వేల 33 శాతం సబ్సిడీ ఇమిడి ఉందన్నారు. ఈ ప్రత్యేక పర్యాటక రైలులో హైదరాబాద్, వికారాబాద్ నుంచి పర్యాటకులు రైలు ఎక్కడానికి వీలు కల్పిస్తున్నామని చెప్పారు. ఈ రైలులో ఉన్న ప్రత్యేకతలు.. పబ్లిక్ అనౌన్స్మెంట్ ఎంటర్టైన్మెంట్ సిస్టమ్స్, ఆన్బోర్డ్ టూర్ మేనేజర్లు, కోచ్ సెక్యూరిటీ, ఆన్-బోర్డ్, ఆఫ్-బోర్డ్ లోనూ అపరిమిత దక్షిణ భారత భోజనం అందించబడుతుందని వివరించారు. ఈ ప్రత్యేక రైలులో ఒక ఫస్ట్ ఏసీ, మూడు సెకండ్ ఏసీ, ఐదు థర్డ్ ఏసీ, రెండు స్లీపర్, ఒక ప్యాంట్రీ కార్ ఉంటాయన్నారు. ఈ రైలు 650 మంది ప్రయాణికులు సామర్థ్యం కలిగి ఉందన్నారు. ఈ ప్యాకేజీలలో వసతి, సందర్శన, బస్సు, ట్రావెల్ ఇన్సూరెన్స్, మూడు పూటలా భోజనం, యాత్రికులు ఎల్టీసీ, ఎల్ఎఫ్సీ సౌకర్యాన్ని పొందవచ్చన్నారు.

# ఘనంగా శ్రీ మహా గణపతి ఆలయ 12వ వార్షికోత్సవం

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలాలి డివిజన్ ఈస్ట్ సుధానగర్ కాలనీలో గల శ్రీ మహా గణపతి స్వామి దేవాలయం 12వ వార్షికోత్సవం మంగళవారం భక్తి శ్రద్ధల నడు మ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ మల్కాజిగిరి సీనియర్ నేత గున్నాల చంద్రశేఖర్ యాదవ్ హాజరైనారు. ఈ సంద ర్భంగా ఆయన కాలనీ వాసులకు, శ్రీ మహా గణపతి స్వామి దేవాలయ కమిటీ సభ్యుల కు 12వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆయన స్వామి వారి ఆశీస్సులు, తీర్థ ప్రసాదాన్ని అందుకున్నారు. దేవాలయ కమిటీ ఆధ్వ ర్యంలో ఆయనను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్ శర్మ, యాదగిరి, రమేష్, వేణు, సంజయ్, బీజేపీ డివిజన్ జన రల్ సెక్రెటరీ శ్రీనివాస్ యాదవ్, వెంకటేష్ నేత, కాలనీ వాసులు, భక్తులు పాల్గొన్నారు



# రెండుసార్లు మూలకణాలు దానం చేసి ఇద్దరికీ జీవనావకాశం ఇచ్చిన వైజాగ్ ఇంజనీర్ సతీష్ రెడ్డి



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : రక్త క్యాన్సర్తో పోరాడుతున్న ఇద్దరు రోగులకు కొత్త ప్రాణం పోశాడు వైజాగ్కు చెందిన 32 ఏళ్ల సాఫ్ట్వేర్ ఇంజనీరు సతీష్ రెడ్డి. మూలకణాలను రెండుసార్లు దానం చేయడం ద్వారా అరుదైన ఘనత సాధించి మానవతకు నిలువెత్తు నిదర్శనమయ్యాడు. ఈ సందర్భంగా డికెఎంఎస్ ఫౌండేషన్ ఇండియా హైదరాబాద్లో సతీష్ రెడ్డిని ప్రత్యేకంగా సన్మానించింది. 2016లో సంభావ్య దాతగా నమోదైన సతీష్, 2021లో మొదటిసారిగా ఒక రక్త క్యాన్సర్ రోగికి తన మూలకణాలు దానం చేశాడు. అనంతరం 2023లో అహ్మదాబాద్లో ఆ రోగిని ప్రత్యక్షంగా కలిసినప్పుడు, తన చిన్న ప్రయత్నం ఎంతటి గొప్ప ఫలితాన్ని ఇచ్చిందో ప్రత్యక్షంగా చూసి భావోద్వేగానికి గురయ్యాడు. అరుదైన సందర్భంగా 2024లో మరోసారి అతని మూలకణాలు సరిపోగా, 2025 జనవరిలో రెండోసారి దానం చేశాడు. "ఒక ప్రాణాన్ని కాపాడటం కంటే గొప్ప బహుమతి లేదు" అని ఆయన అన్న మాటలు వేదికలో హృదయాలను తాకాయి. ఈ కార్యక్రమంలో నిపుణులు బ్లడ్ క్యాన్సర్, తలస్సేమియా, అప్లాస్టిక్ అనీమియా వంటి రక్త సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పిస్తూ, మూలకణ దాతల ఆవశ్యకతను వివరించారు. క్లినికల్ హెమటాలజిస్ట్ డా. ఎస్.కే. గుప్త మాట్లాడుతూ, భారత్లో ప్రతి సంవత్సరం ఒక లక్ష కొత్త రక్త క్యాన్సర్ కేసులు వెలుగులోకి వస్తున్నాయని, ప్రారంభ దశలో గుర్తింపు, సమయానుకూల చికిత్స, మూలకణ మార్పిడులు అత్యంత కీలకమని తెలిపారు. డికెఎంఎస్ ఇండియా ఎగ్జిక్యూటివ్ చైర్మన్ పాట్రిక్ పాల్ మాట్లాడుతూ, దేశంలో మూలకణ దాతల సంఖ్య చాలా తక్కువగా ఉందని, ప్రస్తుతం కేవలం 0.09 శాతం మాత్రమే నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు. ప్రతి ఐదు నిమిషాలకు ఒకరికి రక్త క్యాన్సర్ నిర్ధారణ అవుతోందని, ప్రతి సంవత్సరం 10,000 పిల్లలు తలస్సేమియా మేజర్తో పుడుతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో మరింతమంది దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డితో పాటు ముగ్గురు దాతలను సన్మానించారు. రెండోసారి కూడా దానం చేయడం ఒక అరుదైన దాతృత్వమని, ఆయన మానవతా గుణం ఇద్దరు రోగులకు జీవనావకాశం కల్పించిందని ప్రశంసించారు. 18 నుంచి 55 ఏళ్ల మధ్య వయస్సు గల ఆరోగ్యవంతులైన భారతీయులు మూలకణ దాతలుగా నమోదు చేసుకోవచ్చని, అధికారిక వెబ్సైట్ ద్వారా స్వాబ్ కిట్ ఆర్డర్ చేసి రిజిస్ట్రేషన్ పూర్తి చేయవచ్చని నిర్వాహకులు తెలిపారు.

# 42 శాతం రిజర్వేషన్లను కాపాడుకుంటాం

**తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ**



హిమాయత్నగర్, మేజర్ న్యూస్ : స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన 42 శాతం బీసీ రిజర్వేషన్ లను కాపాడుకుంటామని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ అన్నారు. బీసీల 42 శాతం స్థానిక ఎన్నికల రిజర్వేషన్ ల పరిరక్షణకై జీవో 9 ని కాపాడుకోవడానికి సంబంధించిన పిటిషన్లలో తాను ఇంప్లీడ్ అవుతున్నట్లు తెలిపారు. మంగళవారం బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్ లో బీసీ నేత, న్యాయవాది జక్కుల వంశీ కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎర్ర సత్యనారాయణ మాట్లాడారు. గవర్నర్ ప్రొసీజర్, మెరిట్ పై వచ్చిన అంశంపై సెప్టెంబర్ 30 లోగా ఎన్నికలు పూర్తి కావాలని హైకోర్టు తీర్పు ప్రకారం జీవో ఇచ్చామనే ప్రభుత్వ వాదనను పూర్తిగా సమర్థిస్తామన్నారు. ఇదే అంశంలో సెప్టెంబర్ లో పంపించిన బిల్లు తేదీని పరిగణలోకి తీసుకోవాలనే వాదన ద్వారా సాంకేతిక అంశాల సమస్యను అధిగమిస్తామని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ అంశంలో రాజకీయ పార్టీలన్నీ అవలంబిస్తున్న ద్వంద వైఖరులను ఎండగడతామని అన్నారు. ఈ సమావేశంలో బిసి ఐక్య కులాల వేదిక అధ్యక్షులు పాండు యాదవ్, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నరహరి పాల్గొన్నారు. ఈ సమావేశంలో అరుణ్ కుమార్, పాండు యాదవ్, సురేందర్ యాదవ్, పి.నర్సింహులు ముదిరాజ్, బుగ్గోజి, తదితరులు పాల్గొన్నారు.

# పొన్నం ప్రభాకర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**మాదిగ హక్కుల దండోరా అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ**



హిమాయత్నగర్, మేజర్ న్యూస్ : ఇటీవల ఓ సమావేశంలో తెలంగాణ మాదిగ సమాజాన్ని కించపరిచేలా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పొన్నం ప్రభాకర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని మాదిగ హక్కుల దండోరా(ఎం.హెచ్.డీ) రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ డిమాండ్ చేశారు. లేని పక్షంలో హుస్నాబాద్ లో భవిష్యత్ లో గెలవకుండా చేస్తామని అన్నారు. మంగళవారం బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పొన్నం ప్రభాకర్ కరీంనగర్ లో రాజకీయ ప్రస్థానం ప్రారంభించినప్పటి నుంచి మాదిగ జాతి అండగా నిలబడిందని గుర్తు చేశారు. దళితుడు తమ పక్కన సమానంగా కూర్చుంటే జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధిష్టానం స్పందించాలని అన్నారు. లేక లేక పది సంవత్సరాల తర్వాత దళితుడికి మంత్రివర్గంలో స్థానం వస్తే జీర్ణించుకోలేరా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో నాయకులు బుగ్గ మైసయ్య, కవంపల్లి రవి, మేతరి రోజా రాణి, దప్పు వీరస్వామి, తప్పెట్ల ప్రవీణ్, ఎలకపల్లి రాజేందర్, పోచన్న వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యత : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఉన్న పార్కు ల అభివృద్ధికి తగిన ప్రాధాన్యత నిస్తు న్నట్లు కార్పొరేటర్ శ్రవణ్ తెలిపారు. మంగళ వారం ఆయన, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి గీతానగర్ పార్కు లో రూ 9.5 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న నూతన బోర్ వెల్ పనులు నిమిత్తం భూగర్భ జలాల సర్వే చేయించారు. ఈ సందర్భంగా కార్పొ రేటర్ మాట్లాడుతూ మల్కాజిగిరి డివిజన్ లో మరో నాలుగు నూతన పార్కుల అభి వృద్ధికి నిధులు మంజూరు చేయించానని చెప్పారు. ఈ నిధులతో ఓల్డ్ మల్కాజిగిరి బొడ్రాయి, హనుమాన్ వ్యాయామశాల, మారుతీనగర్ తదితర ప్రాంతాల్లో నూతనం గా పార్కులు, భ్రమరాంబికానగర్, విష్ణుపురి, భగత్ సింగ్ నగర్ తదితర ప్రాంతాల్లో పార్క్ లను మర మ్మత్తు చేయించనున్నట్లు ఆయన తెలి పారు. ఈ కార్యక్రమంలో ఏసిపి శ్రీనివాస్, హార్టికల్చర్ డిపార్ట్మెంట్ రాజు, భూగ ర్భ జలాల నిపుణులు రామారావు, వర్క్ ఇన్స్పె క్టర్ రమేష్, శ్రీనివాస్ రెడ్డి, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## కష్టపడి చదివితే ఎటువంటి లక్ష్యమైనా సాధించుకోవచ్చు : ఎమ్మెల్యే గాంధీ



మాదాపూర్,మేజర్ న్యూస్ : కష్టపడి చదివితే ఎటువంటి లక్ష్యమైనా సాధించుకోవచ్చని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. మాదాపూర్ డివిజన్ మాతృశ్రీ నగర్ కాలనీకి చెందిన హేమంత్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (%బ+ూాజ%) నిర్వహించిన గ్రూప్ 1 పరీక్షల్లో విజయం సాధించి (మండల డెవలప్మెంట్ ఆఫీసర్) ఉద్యోగానికి ఎంపికైన ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ హేమంత్ ను ఘనంగా సత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ "చిన్న వయసులోనే గ్రూప్ 1 ఉద్యోగాన్ని సాధించడం సంతోషకరమైన విషయమని అన్నారు. శ్రమ, పట్టుదల, క్రమశిక్షణతో అందుకున్న ఈ విజయం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో హేమంత్ తండ్రి కోటేశ్వర రావు, కావూరి అనిల్ కుమార్,సైదేశ్వర్ రావు, వాసు,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణానికి చర్యలు : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : సీసీ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం మౌలాలి డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ కాలనీ వాసులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహ్మద్ ఉస్మాన్, వంశీ ముదిరాజ్, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని తన క్యాంపు కార్యాలయం లో కలిసి సమస్యను ఆయన దృష్టికి తీసు కుని వెళ్లారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ మీ కాలనీలో తప్ప కుండా రోడ్లు వేయిస్తానని హామీనిచ్చారు. దీనికి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నేత వెంకన్న, మారుతీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయండి : ఆకుల సతీష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : సర్వే నెంబర్ 170/3,4 మల్లంపేట జిఎల్ఎస్ నందు మళ్ళీ అనుమతులు లేకుండా ప్రభుత్వ భూమి ఎఫ్టిఎల్ బఫర్ జోన్ లో నిర్మాణాలు చేపడుతున్న వారికి అడ్డుకట్ట వేయాలని ఆకుల సతీష్ మంగళవారం దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కి, ఎమ్మార్వోకి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ ఓ ప్రయివేట్ కన్స్ట్రక్షన్ చేపట్టిన జిఎల్ఎస్ కాలనీ నందు రోడ్డు నెంబర్ 11 టూ 10 మధ్యలో దాదాపు ఎకరం స్థలం నందు సర్వేనెంబర్ 170/3,170/4 సంబంధించిన ప్రభుత్వ భూమిలో టి ఎస్ బి పాస్ ఇన్స్టంట్ ఒక అనుమతితో ఆరు విల్లాస్ నిర్మాణలు గత నెల రోజులుగా జరుగుతున్నాయి. 3విల్లాల నిర్మాణానికి టీఎస్ బి పాస్ ఇన్స్టంట్ ద్వారా అనుమతులు పొందడం, మళ్ళీ ఏమైందో తెలియదు మున్సిపల్ అధికారులు వాటిని రద్దు చేయడం జరిగిందన్నారు. ఈ రోజువారికి ఒక అనుమతితో ఓ రియాల్టర్స్ డెవలపర్స్ పేరుతో అనుమతులు పొంది నిర్మాణం ఏ విధంగా చేస్తున్నారో అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంటుందన్నారు. సర్వే నెంబర్ 170/3, సర్వేనెంబర్ 170/4 నందు ప్రభుత్వ భూమి కలదని, గతంలో ఇదేవిధంగా సరైన అనుమతులు ఉండకుండా ప్రభుత్వ భూమి చెరువులో నిర్మాణాలు కొనుగోలు చేసిన ప్రజలు పడిన ఇబ్బందులు చూసిన మున్సిపల్ రెవెన్యూ అధికారులు ఒకే ఒక తప్పుడు అనుమతితో ఆరు విల్లాల నిర్మాణం జరుగుతున్న ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తక్షణమే అనుమతుల్లేని ప్రభుత్వ భూమి, కత్వ చెరువు బఫర్ జోన్ నందు నిర్మాణాలు చేస్తున్న రియాల్టర్స్ డెవలపర్స్ నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయడమే కాకుండా, ఇచ్చిన అనుమతులు రద్దు చేసి, వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చందు, పాండు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చిరస్మరణీయుడు ఎస్పి బాలసుబ్రమణ్యం




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 7 : పద్మవిభూషణ్ ఎస్ పి బాలసుబ్రమణ్యం తన పాటలతో ప్రేక్షక హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని పద్మభూషణ్ శాంతాబయోటెక్నిక్స్ వ్యవస్థాపకులు డా. కె.ఐ.వరప్రసాద రెడ్డి అన్నారు . కిన్నెర ఆర్ట్ థియేటర్స్, కిన్నెర కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో పద్మవిభూషణ్ డా. శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం పంచమ వర్ధంతి సందర్భంగా ప్రముఖ సంగీత దర్శకులు సాలూరి వాసూరావుకు కిన్నెర – బాలు పురస్కారం ప్రధానోత్సవ కార్యక్రమం రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథి కె.ఐ.వరప్రసాద రెడ్డి పాల్గొని బాలు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇరువురిది సంగీత కుటుంబమేనని బాలు పేరిట సాలూరి వాసూరావుకు పురస్కారం అందజేయడం సంతోషంగా ఉందన్నారు. బాలసుబ్రమణ్యం భౌతికంగా లేకపోయినా మన హృదయాలలో చిరస్థాయిగా నిలిచి ఉంటారని పేర్కొన్నారు. అనంతరం సాలూరు వాసు రావుకు పురస్కారాన్ని ప్రధానం చేశారు. సభకు ముందు ప్రముఖ గాయకుడు డా. కొమండూరి రామాచారి నిర్వహణలో లిటిల్ మ్యూజిషియన్స్ అకాడమీ విద్యార్థులు ఆలపించిన బాలు సినీ సంగీత విభావరి అలరించాయి. కార్యక్రమంలో శ్రీ డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్, భోగరాజు మూర్తి , సినీ విజ్ఞాన విశారదఎస్.వి. రామారావు, , వసంత కుమార్ మురళీకృష్ణ గ్రూప్ ఆఫ్ హొటల్స్, నెల్లూరు అజరత్ బాబు కిన్నెర కార్యదర్శి మద్దాళి రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక్ నగర్ డివిజన్ సమగ్రాభివృద్ధే ఏకైక ధ్యేయం : కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి

### వినాయక్ నగర్ డివిజన్‌లో ఒక్క రోజే రూ 81 లక్షలతో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక్ నగర్ డివిజన్ సమగ్రాభివృద్ధే తన ఏకైక ధ్యేయమని స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి స్పష్టం చేశారు. మంగళవారం ఆమె, వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో సుమారు రూ 81 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపడు తున్న సీసీ రోడ్ల పనులకు కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. తొలుత నవభార త్ స్కూల్ నుంచి డీఏవీ స్కూల్ వరకూ 48 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం వినాయక్ నగర్ లోని రెండు వీధుల్లో రూ 23 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్ల పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి మాట్లాడుతూ... ఈ ఒక్క రోజే వినాయక్ నగర్ లోని వివిధ ప్రాంతాల్లో మొత్తం 81 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఇటీవలే తాను జీహెచ్ఎంసీ నుంచి నిధులు శాంక్షన్ తీసుకుని వచ్చానని ఆమె చెప్పారు. వినాయక్ నగర్ డివిజన్ అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తేలేదని కార్పొరేటర్ స్పష్టం చేశారు. అనంతరం ఆమె, రేణుకానగర్ లో నూతనంగా చేపట్టిన బాక్స్ డ్రైనేజీ పనులను ఈఈ లక్ష్మణ్, డీఈ లౌక్య, ఏఈ నవీన్ లతో కలిసి పరశీలిం చారు. ఈ పనులు నాణ్యత ప్రమాణాలు పాటించి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని కార్పొరేటర్ , అధికారులకు, కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ పనులు కారణంగా అక్కడే వున్న అంగన్వాడీ స్కూల్ ను ఒక నెల రోజు ల పాటు వేరే చోటుకు మార్చాలని కార్పొ రేటర్ రాజ్యలక్ష్మి, అంగన్వాడీ అధికారులను కోరారు. ఈ కార్యక్ర మాలలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిట్టల శ్రీనివాస్, సంతోషిమా నగర్ కాలనీ మాజీ అధ్యక్షుడు శంకర్, బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొమ్మాటి సంతోష్ కుమా ర్, సీనియర్ నాయకులు మంగేష్, జ్యోతి ర్మయి, ఓం ప్రకాష్, సాయిసురేష్, గోపినాథ్, సాయిరాం, లక్ష్మి, సుశీల, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## ద్రోణంరాజుకు దక్కిన అరుదైన గౌరవం!




ఆలిండియా బ్రాహ్మిణ్ సెక్రటరీ జనరల్ గా ఎన్నికైన ద్రోణంరాజు రవికుమార్ .హర్యానా స్టేట్ కురుక్షేత్రం లో జరిగిన జాతీయ స్థాయి కమిటీ సమావేశాలు 2028 వరకు అధ్యక్షులుగా రాజస్థాన్ కు చెందిన ఎస్ డీ శర్మ, సెక్రెటరీ జనరల్ గా ద్రోణంరాజు ఎంపిక 12 ఏళ్ల తర్వాత తెలుగువాడికి దక్కిన సెక్రెటరీ జనరల్ పదవి!:**ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## షేక్‌పేట్ విద్యుత్ సెక్షన్ పరిధిలో బస్తీ పత్ కార్యక్రమంను నిర్వహించిన ట్రాన్స్‌కో అధికార –సిబ్బంది



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బస్తీ పాత్ కార్యక్రమంలో భాగంగా షేక్‌పేట్ డివిజన్ పరిధిలో ట్రాన్స్‌కో మెహిదీపట్నం డివిజన్ డివిజనల్ ఇంజినీర్ సుధీర్ ఆధ్వర్యంలో మంగళవారం ట్రాన్స్‌కో టిజిఎస్‌పిడిసిఎల్ ఆపరేషన్ డైరెక్టర్ ఎన్. నర్సింహులు,చీఫ్ ఇంజినీర్ ప్రభాకర్ రావులు ప్రత్యేకంగా మెహిదీపట్నం డివిజన్ డివిజనల్ ఇంజినీర్ సుధీర్, ఏ.డి.ఈ. మాధవ్‌రావు,సెక్షన్ ఏ.ఈ. మహ్మద్ జాఫర్,ట్రాన్స్‌కో సిబ్బందితోకల్సి షేక్‌పేట్ డివిజన్‌లోనిఎస్.ఏ. కాలనీ,మారుతినగర్ కాలనీల్లో ప్రత్యేకంగా పర్యటించి,విద్యుత్ సమస్యలను పర్యవేక్షించి,సమస్యలను తమ సిబ్బందిచేత వెంటనే పరిష్కరించారు. విద్యుత్ అధికార,సిబ్బంది సత్వరమే తమ కాలనీల్లో పర్యటించి, విద్యుత్ సమస్యలను పరిష్కరించినందుకు ప్రత్యేకంగా విద్యుత్ అధికార,సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# సరూర్ నగర్ సర్కిల్ 5లో అక్రమ నిర్మాణాలు

## అక్రమ నిర్మాణాలకు అడ్డగా కొత్తపేట్ డివిజన్







సరూర్ నగర్, మేజర్ న్యూస్ : ఎన్నో ఏళ్లుగా జి హెచ్ ఎమ్ సి అధికారులతో దోస్తీ చేసుకున్న బిల్డర్లు, జోనల్ కమిషనర్ ఆదేశాలను పక్కనపెట్టి అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు సాగిస్తున్నారు. చైన్ మెన్లు ఆపై అధికారులు చేతులు తడిపి ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. ఈ క్రమంలోనే సరూర్ నగర్ సర్కిల్ 5 పరిధిలోని ఆర్.కె పురం డివిజన్ ఓ బిల్డర్ స్టిల్ టు అనుమతులు తీసుకొని ఏకంగా రెండు అంతస్తులు అదనపు నిర్మాణం నిర్మిస్తున్నారు. ఇంతగా బిల్డర్ బరితెగించేందుకు కారణం కొంతమంది సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కారణమని ఆరోపణలు ఉన్నాయి. వారి అండతోనే బిల్డర్ అలాగే గృహ నిర్మాణ దారులు అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం చేపడుతున్నారు లక్షల్లో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నట్టు విమర్శలు వస్తున్నాయి. ఇలాంటి వాటిపై ఎంతమంది ఫిర్యాదులు చేసిన సరూర్ నగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం అవుతుంది. సెక్షన్ అధికారుల నుంచి డిసి వరకు ఈ అక్రమ నిర్మాణల వెనుక లక్షలు చేతులు మారినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అక్రమ నిర్మాణాలు చేపడుతూ ఎల్బీనగర్ జోనల్ పరిధిలోని బిల్డర్లు రెచ్చిపోతున్నారు. సరూర్ నగర్ సర్కిల్ అధికారుల కళ్ళుగప్పి అనుమతులకు విరుద్ధంగా నాలుగు అంతస్తుల భవనాలను నిర్మిస్తున్నారు. అక్రమ నిర్మాణాలను ఏమాత్రం ఉపేక్షించబోమని జోనల్ కమిషనర్ పాటిల్ హేమంత్ కేశవ్ హెచ్చరించిన, జోనల్ కమిషనర్ ఆదేశాలు మాత్రం క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు.

జోనల్ కమిషనర్ చర్యలు తీసుకోవాల్సిందే..

అక్రమ నిర్మాణాల పై ఉక్కు పాదం మోపే అధికారిగా ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పేరుంది. ఆ అధికారికి తెలియకుండా బిల్డర్లు ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నారు. సరూర్ నగర్ సర్కిల్ అధికారులను తమ గుప్పెట్లో పెట్టుకొని అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారు. బిల్డర్ల తీరును ఇదేంటని ప్రశ్నిస్తే మీకు దిక్కున చోట ఫిర్యాదు చేసుకోండి ఎవరు వస్తారు చూస్తాం ఆనేలా వ్యవహరిస్తున్నారు. అంతేకాదు ప్రస్తుతం కొత్తపేట్ డివిజన్ లో మోహన్ నగర్ బస్ స్టాప్ దగ్గరలో విశాల్ మార్ట్ దగ్గరలో నిర్మిస్తున్న నిర్మాణదారులు అనుమతులు తీసుకున్నది ఒకలా అయితే నిర్మాణం మరోలా చేపడుతున్నారు. నాగోల్ నుంచి ఉప్పల్ వెళ్లే ప్రధాన రహదారి గల్లి లో ఒక పేరొందిన కన్వెన్షన్ ముందర అనుమతులు రెండు నిర్మాణం ఒకటి నిర్మిస్తున్న అక్రమ భవనం అంతేకాకుండా ఆదణపు ఫ్లోర్ కూడ నిర్మిస్తున్న నిర్మాణదారుడు తనకు టౌన్ ప్లానింగ్ అధికారులు అంతా తెలుసునని ఎవరేం చేసిన తనకు ఏమీ అవ్వదని ఫిర్యాదుదారులతో బహటంగా చెప్పడం అనుమానాలకు తావిస్తోంది. వీటన్నిటిపై జోనల్ కమిషనర్ దృష్టి సాదించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# బైరాగి గూడా రోడ్డు సమస్యను పరిష్కరించండి: కాంగ్రెస్ పార్టీ నాయకులు



గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 07)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బైరాగి గూడా నుండి నార్సింగి కి వెళ్లే రోడ్డు సమస్య ను పరిష్కరించాలని కమిషనర్ శరత్ చంద్ర కు వినతి పత్రాన్ని అందజేసిన బిజెపి కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. బైరాగి గూడా నుండి నార్సింగి కి వెళ్లే రక్షణ శాఖ రోడ్డు మార్గం వర్షల కారణంగా అడుగు లోతు గుంతలతో అధ్వానంగా తయారైందని అన్నారు. దీని కారణంగా ఈ రోడ్డు మార్గం గుండా వెళ్లే వాహనదారులు కుదుపులతో అవస్థలు పడుతున్నారని తెలిపారు. రోడ్డు మార్గాన్ని తామంతా కలిసి జెసిబి లతో మరమ్మతులు చేయడానికి వెళ్లగా ఆర్మీ అధికారులు పనులను అడ్డుకున్నారని వెల్లడించారు. బి జె ఎం సి కమిషనర్ ఆర్మీ అధికారులతో సంప్రదించి రోడ్డు సమస్యను పరిష్కరించాలని కోరామని పేర్కొన్నారు. బైరాగి గూడ రోడ్డుకు మరమ్మతులు చేయడం వలన వందలాదిమంది వాహనదారులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షుడు డప్పు నవీన్ కుమార్,మాజీ ఎంపిటీసీ భోగాల శ్రీనివాస్ , బీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం రిజర్వేషన్లపై బీజేపీ దాడి చేస్తుంది

- మహేశ్వరం ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి
- ఆకులమైలారంలో సంతాకాల సేకరణ

కందుకూరు,మేజర్న్యూస్( అక్టోబర్ 07):రాజ్యాంగం రిజర్వేషన్లపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దాడి చేస్తుందని మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని ఆకులమైలారంలో ఓట్ల చోరిపై సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజాసామ్యానికి దొంగ ఓట్లు గొడ్డలి పెట్టు అని, కాంగ్రెస్కు అనుకూలంగా కొన్ని వర్గాల ఓట్లును బీజేపీ, ఈసీ తొలగించి కుట్రలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు.కులం,మతం ఆధారంగా ఓట్లను తొలగిస్తున్న కేంద్ర ప్రభుత్వంపై రాహుల్గాంధీ ఇప్పటికే ఉద్యమిస్తున్నారని కెఎల్ఆర్ గుర్తు చేశారు.రాజ్యాంగాన్ని,రిజర్వేషన్లను అంతం చేయాలని బీజేపీ సర్కార్ ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు. ప్రతి బూత్ స్థాయిలో వంద సంతకాలు పెట్టించి ఈసికి నిరసన తెలపాలని కోరారు. కెఎల్ఆర్ ఆధ్వర్యంలో పలు పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధానకార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కష్ణనాయక్ మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, పీఏసీఎస్ పీఐసీ చైర్మన్ సత్తినేని వెంకట్రామ్రెడ్డి, సీనియర్ నాయకులు దేప భాస్కర్రెడ్డి, గంగుల ప్రభాకర్రెడ్డి, సరికొండ పాండు, మల్లేష్, డిల్లీ శ్రీధర్, మాజీ సర్పంచ్ గొరిగె కలమ్మరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కంబాలపల్లి విష్ణువర్ధన్రెడ్డి, ప్రశాంత్కుమార్, సురేందర్, యుగేందర్, యూత్ అధ్యక్షుడు సౌడపు వెంకటేష్ గౌడ్, నాయకులు రాణప్రతాప్రెడ్డి,భూపాల్రెడ్డి, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



## సుప్రీంకోర్టులో సోమవారం జరిగిన అమానుష ఘటనను తీవ్రంగా ఖండించిన తెలంగాణ న్యాయశాఖ ఉద్యోగుల సంఘం



హైదరాబాద్, మేజర్న్యూస్: కోర్టు విచారణ జరుగుతున్న సమయంలో, ఒక వ్యక్తి భారత గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేసిన ఈ ఘటన న్యాయవ్యవస్థ గౌరవానికి విరుద్ధమైనదిగా, అంగీకారయోగ్యం కానిదిగా సంఘం స్తుంది. ఈ సందర్భంగా ఎస్.వి. సుబ్బయ్య, రాష్ట్ర అధ్యక్షులుబీ ఆర్.ఉదయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిబీ నరేష్ యాదవ్, అసోసియేట్ అధ్యక్షుడు కె.అనిత, ఉపాధ్యక్షురాలు రాకేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీబీ మనీష్, సంధ్య, సుధా, స్వప్న, జయలక్ష్మి, స్నిగ్ధ, హుమారా సుల్తానా, సూర్యప్రకాశ్ తదితర నిర్వాహక సభ్యులు పాల్గొన్నారు.ఇందులో అందరూ ఈ సంఘటనపై తమ ఆవేదనను వ్యక్తం చేసి, గట్టి ఖండన వ్యక్తం చేశారు. న్యాయవ్యవస్థ గౌరవం, భద్రతను కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని సంఘం ప్రజలకు విజ్ఞప్తి చేస్తోంది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు అందరూ చైతన్యంగా వ్యవహరించాలని కోరుతోంది.

## మీర్ పేట్ మున్సిపల్ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు

**"మహర్షి వాల్మీకి స్ఫూర్తితో జీవన విధానం నడపాలి.. కమిషనర్ నాగమణి"**



బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 07): మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను కార్పొరేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు అర్పించి, నివాళులు అర్పించారు.ఈకార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ నాగమణి మాట్లాడుతూ.. మహర్షి వాల్మీకి సంస్కృత సాహిత్యంలో చిరస్మరణీయ స్థానాన్ని సంపాదించారు. రామాయణ మహాకావ్యాన్ని రచించి, ధర్మం, న్యాయం, సత్యం విలువలను ప్రజలకు బోధించారు. ఆయన శ్లోకాలు, కాండాలుగా ఉన్న రామాయణం మన జీవితాలకు మార్గదర్శకం అని ఆమె పేర్కొన్నారు. వాల్మీకి వంటి మహర్షుల బోధనలు నేటి సమాజంలోనూ ప్రతి ఒక్కరికి స్ఫూర్తినిస్తాయి. వారి ఆశయాల ప్రకారం జీవించడం నిజమైన జయంతి ఉత్సవం అని అన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ సంరెడ్డి నాగేందర్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి, వివిధ శాఖల అధికారులు, వార్డ్ ఆఫీసర్లు, కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మహర్షి వాల్మీకి బోధనలను ఆచరణలోకి తెచ్చి సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు.

## ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ కోర్సులో స్పాట్ అడ్మీషన్లు

**కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నీతాపోలె**

ఫరూఖ్నగర్, మేజర్న్యూస్ (అక్టోబరు 07): షాద్నగర్ పట్టణ సమీపంలోని నూర్ ఇంజనీరింగ్ కళాశాల భవనంలో కొనసాగుతున్న గిరిజన గురుకుల మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ కెమిస్ట్రీ(ఐఎంఎస్సి) కోర్సులో చేరేందుకు స్పాట్ అడ్మీషన్ల కొరకై ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నీతాపోలె తెలిపారు. ఐదు సంవత్సరాల వ్యవధి కలిగిన ఐఎంఎస్సి కోర్సులో చేరాలనుకునే విద్యార్థినులు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణతతో పాటు సైన్స్ సబ్జెక్టులలో కనీసం 40 శాతం మార్కులు సాదించి ఉండాలన్నారు. గిరిజన గురుకుల మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో మొత్తం 38 మంది విద్యార్థినులకు ఐఎంఎస్ఎసి కోర్సులో చేరే అవకాశం ఉందని, ఇందులో ఎస్టీ బాలికలు 33, ఎస్సీ బాలిక 1, ఓసి 1, అనాథ విద్యార్థినులు 1, వికలాంగ బాలికలు 1, స్పోర్ట్ కోటా బాలికలు 1 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఐఎంఎస్సి కోర్సు పూర్తి చేసిన విద్యార్థినులు భవిష్యత్తులో ఫార్మా కెమికల్స్ ఇండస్ట్రీలలో ఉద్యోగావకాశాలు పొందవచ్చన్నారు. అంతేకాకుండా ప్రతిష్టాత్మక జాతీయ ఇనిస్టిట్యూషన్లలో విద్యార్థినులు ఇంటర్న్షిప్లు చేసే అవకాశం లబిస్తుందన్నారు. ఈ నెల 15 వ తేదీ లోపు విద్యార్థినులు తమకు సంబందించిన సర్టిఫికెట్ల ప్రతులతో నేరుగా కళాశాలలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం 9573021035, 7702516674 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపల్ సూచించారు.

# లింగంపల్లి రైల్వే స్టేషన్ లో భారీగా గంజాయి పట్టివేత

## నిందితుల నుండి 45 కిలోల గంజాయి, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం



చందానగర్,మేజర్ న్యూస్ : లింగంపల్లి రైల్వే స్టేషన్ లో భారీ ఎత్తున గంజాయిని పట్టుకున్న పోలీసులు. విశాఖపట్నం నుండి హైదరాబాద్ కు గంజాయి తరలిస్తున్న ముగ్గురుని మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు అరెస్ట్ చేశారు. విశాఖపట్నం నుండి సుమారు 45 కిలోల గంజాయిని నగరానికి తీసుకువస్తున్నారని పక్కా సమాచారంతో మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు లింగంపల్లి రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారమ్ 1 , ప్లాట్‌ఫారమ్ వద్ద 3 తనిఖీలు చేపట్టారు.విశాఖపట్నం నుండి వచ్చిన ట్రెయిన్‌లో నుండి దిగిన ఓ వ్యక్తితో పాటు మరో ఇద్దరు మహిళలు అనుమానాస్పదంగా వ్యవహ రిస్తున్నట్లు గుర్తించారు. పంగి వెంకట్, దివ్య రాణి,కొర్ర బుల్కిల బ్యాగులను తనిఖీ చేయగా వారి వద్ద గంజాయి ఉన్నట్లు గుర్తించారు. గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు వారి వద్ద నుండి 45 కిలోల గంజాయి, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను చందానగర్ పోలీసులకు అప్పగించారు. నిందితులపై ఎన్ డీపీఎస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసిన చందానగర్ సీఐ విజయ్ దర్యాప్తు చేపట్టారు.

# ఘనంగా సీనియర్ నాయకులు జర్నలిస్ట్ ముక్క దేవేందర్ గుప్తా జన్మదిన వేడుకలు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ జర్నలిస్ట్ కాలనీలో మంగళవారం శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో సీనియర్ నాయకులు, జర్నలిస్ట్ కాలనీ ఉపాధ్యక్షుడు, ముక్క దేవేందర్ గుప్తా జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ పూజారి రాకేష్ పంతులు, శ్రీ లక్ష్మీ గణపతి విఘ్నేశ్వరుడి ఆశీర్వాదం అందించి శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ కాలనీ అధ్యక్షులు తన్నీరు శ్రీనివాస్. గోవిందరావు, భవ్య టీవీ ఎంబి కె.వి.వి సత్యనారాయణ, కృష్ణారావు, మల్లికార్జున్, సతీష్, నాయకులు అభిమానులు, ఆర్యవైశ్య సంఘం, బంధుమిత్రులు, సభ్యులు పాల్గొని మరెన్నో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు.



# కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కలిసిన స్టాలిన్ స్టాలిన్ నగర్ మైనార్టీ నాయకులు



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు.డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్ కాలనీ కి చెందిన మైనార్టీ నాయకులు కాలనీలో పలు సమస్యలు, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై మంగళవారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలో డ్రైనేజ్, రోడ్డు,విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని, మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ ను కోరారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ ఉప్పలపాటి ఈ సందర్భంగా మాట్లాడుతూ దశల వారీగా మియాపూర్ డివిజన్ ఎమ్మెల్యే గాంధీ సహకారంతో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మోహిన్, యూసుఫ్, ఫిరోజ్, తౌసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# 'ప్రజా ఐక్యకూటమి' బీసీరిజర్వేషన్లపై రౌండ్ టేబుల్ సమావేశం!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :బీసీల రాజకీయ ఎదుగుదలను అడ్డుకునేదెవరు?– అంశంపై ఎస్వీకేలో బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపకులు దాసు సురేశ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్‌సమావేశం జరిగింది.వివిధ పార్టీల నుండి బీసీ నేతలు హాజరై సంఘీభావం తెలిపారు.మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్లు అమలు కావాల్సిందేనని అన్నారు. రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల హామీతో ప్రభుత్వం ఇరుక్కుందని, ఈ డిమాండ్‌ను తప్పకా కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో చూపాల్సిందేని రాజ్యసభ సభ్యుడు ఆర్.క్రిష్ణయ్య పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా అందరూ న్యాయం కోసం, రాజ్యాంగ పరంగా గెలుపు కోసం కృషిచేయాలని అన్నారు. తెలంగాణ శాసన సభ తొలి స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ మెజార్టీ ప్రజలు బీసీలుగా ఉన్న అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో బీసీలు తమ హక్కులు , రిజర్వేషన్లు, సంక్షేమం కోసం ఎదురుచూడటం, ఎవరినో అడుక్కోవడం బాధాకరమని ,పాలకపార్టీలకు బీసీలు రోబోలుగా మారారని, ప్రత్యక్ష కార్యాచరణతోనే ఉద్యమాలతోనే బీసీల హక్కులు సాధ్యమన్నారు.మాజీ ఐఏఎస్ చిరంజీవులు మాట్లాడుతూ బీసీలకు 42 రిజర్వేషన్ సాధ్యమనేనని, గతంలో పలు కోర్టులు ఇచ్చిన సూచనలు, తీర్పులను పరిశీలిస్తే తెలుస్తుందని, రిజర్వేషన్ మన హక్కుఅని పోరాడాలని అన్నారు.బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గమే



బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుందని తేల్చి చెప్పారు.మాజీ ఎమ్మెల్యే పన్నాల శ్రీరాములు, ,పావులూరి రామకృష్ణయ్య (బీసీ యునైటెడ్ ఫ్రంట్ వ్యవస్థాపకులు) మహిళానేతలు బాయమ్మ, మంజుల,శాంత, జ్యోతి, కస్తూరి, లక్ష్మీ, డా.అరుణ ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశ నిర్వాహకుడు దాసు సురేశ్ మాట్లాడుతూ బీసీ ల శక్తిని స్థానిక ఎన్నికల్లో చూపాలని , హైకోర్టులు తీర్పు అనుకూలంగా రాకుంటే ఐక్యపోరాటాలను చేయాలని పిలుపునిచ్చారు.

# సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి : కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్



కొంపల్లి మేజర్ న్యూస్ : సమస్యల పరిష్కారానికి తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం చేయాలని కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ జిహెచ్ఎంసి అధికారులను కోరారు. మంగళవారం ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ లో క్రైస్తవుల స్మశాన వాటిక, హిందూ స్మశాన వాటికలను పర్యవేక్షిస్తూ పనులను వేగవంతం చేయాలని కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మశానవాటిక అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పనులు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఈఈ గోవర్ధన్ గౌడ్, డిఈ నిఖిల్ రెడ్డి, ఏఈ ఆశ వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ రమేష్, మేనేజర్ శివ జ్యోతి, సూపర్వైజర్ గణేష్, మైపాల్ రెడ్డి, డి. సుధాకర్ డా.సుధాకర్, జీవరత్నం, కవిత, జాన్ విక్టర్, కరుణాకర్, అనిల్ కుమార్, నరసింహ, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్ జన్మదినం సీతాఫలమండి రెయిన్‌బో హోమ్‌లో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సాధం బాలరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో సీతాఫలమండి, మేడిబావిలోని రెయిన్‌బో హోమ్ లో భోజనాలు చేసారు. ఈ సందర్భంగా బాలరాజ్ యాదవ్ మాట్లాడుతూ తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు సికింద్రాబాద్ నియోజకవర్గంకు ఉన్న అవినాభావ సంబంధం ఉందని శ్రీనివాస్ యాదవ్ మొట్టమొదటిగా సికింద్రాబాద్ నియోజకవర్గం నుండే ఎమ్మెల్యే గా గెలుపొందే అసెంబ్లీ లో అడుగుపెట్టారని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో గుర్రం పవన్ కుమార్ గౌడ్, ముత్యాల గీత, బాబురావు, శైలందర్, సునీల్ ముదిరాజ్, అజిజ్, శివరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే నా లక్ష్యం : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : .కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజల అభివృద్ధి సంక్షేమమే తన లక్ష్యమని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధి, ప్రజల సంక్షేమం, ఉపాధి కల్పన వంటి వాటిపై ఇంచార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లిన వెంటనే సానుకూలంగా స్పందించారాని తెలిపారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ఈ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల శ్రేయస్సే రాష్ట్రా ముఖ్యమంత్రి దృఢ సంకల్పమని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ శ్రేణులు, మహిళలు, యువకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్‌ను కలిసిన శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పుట్టినరోజు పర్వదినం సందర్భంగా విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ నందినగర్ నివాసం చేరుకున్న బీఆ ర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ని మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా కేటిఆర్ శంభీపూర్ క్రిష్ణను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, ప్రజా మన్ననలు పొందాలన్నారు. శంభీపూర్ క్రిష్ణ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, మునుముందు రాజకీయపరంగా మరింత ఉన్నత శిఖరాలను అధి రోహించాలని ఆకాంక్షించారు.



# జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్

## నేడో, రేపో అధికారకంగా ప్రకటించనున్న కాంగ్రెస్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్ పేరు ఖరారు అయ్యే అవకాశాలు బలంగా వినిపిస్తున్నాయి. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం ఈ రోజు లేదా రేపు అధికారికంగా కాంగ్రెస్ అభ్యర్థి పేరును ప్రకటించే అవకాశం ఉంది.తెలంగాణ సీఎంశ్రీ రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎన్నికలపై జరిగిన జూమ్ మీటింగ్‌లో ఎక్కువ మంది నాయకులు నవీన్ యాదవ్ అభ్యర్థిత్వానికి మద్దతు తెలిపినట్టు సమాచారం. పార్టీకి గట్టి పట్టున్న స్థానిక నాయకుడిగా, అలాగే ప్రజలతో సన్నిహిత సంబంధాలు కలిగిన వ్యక్తిగా ఆయన పేరును ప్రతిపాదించినట్లు చెబుతున్నారు.నవీన్ యాదవ్ ఇప్పటికే రెండు సార్లు జూబ్లీహిల్స్ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి రెండో స్థానంలో నిలిచిన విషయం తెలిసిందే. ఈసారి మాత్రం 'ఎలాగైనా ఈ సీటును గెలుచుకోవాలి' అన్న దృఢ నిశ్చయంతో కాంగ్రెస్ పార్టీ గెలుపు సాధించగల బలమైన అభ్యర్థిని ఎంపిక చేయడానికి గడచిన కొన్ని నెలలుగా వ్యూహాత్మకంగా పరిశీలనలు జరిపింది.గత అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ టికెట్‌పై తీవ్ర పోటీ నడిచింది. చివరకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయంతో చోడవ తో నవీన్అ యాదవ్ నామినేట్ ఉపసంహరించుకున్నారు. అయితే, జూబ్లీహిల్స్ ఎంఎల్ఏ మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఆ సీటు ఖాళీ కావడంతో ఈ ఉపఎన్నిక జరగనుంది. ప్రస్తుతం అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉండటంతో ఈ సీటుపై ఆసక్తి పెరిగింది.



అనేక మంది అభ్యర్థులు టికెట్ కోసం ప్రయత్నించినప్పటికీ, పార్టీ వర్గాలు స్థానిక ప్రజల మద్దతు గెలుచుకునే అభ్యర్థినే ఎంపిక చేయాలని నిర్ణయించుకున్నాయి. స్థానిక ప్రజలు కూడా "ప్రజల్లో ఉంటూ, అందుబాటులో ఉండే వ్యక్తి కావాలి" అని కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో నవీన్ యాదవ్ పేరు సహజంగానే ముందుకు వచ్చింది.నవీన్ యాదవ్ పేరు అనధికారికంగా వినిపిస్తున్నప్పటికీ, పార్టీ లోపల మరికొందరు టికెట్‌పై ఆశలు పెట్టుకున్నారు. కాంగ్రెస్ అనేది పలు వర్గాలతో కూడిన నాయకుల పార్టీ. ప్రతి ఒక్కరు అధికారానికి పోటీ పడటం సహజమే. కానీ, చివరికి టికెట్ ఎవరికివ్వబడినా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పార్టీ నేతలు సూచిస్తున్నారు.టికెట్ ఎవరికి ఇచ్చినా, జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ విజయం సాధించాలంటే ఐక్యత అవసరం. నవీన్ యాదవ్ పేరు అధికారికంగా ప్రకటించిన తర్వాత, పార్టీ మొత్తం ఒకే తాటిపై నిలిచి గెలుపు కు సహకరిస్తారా అన్నది ఇప్పుడు రాజకీయ వర్గాల చర్చాంశంగా మారింది. ఒక్కసారి నవ్వేం యాదవ్ కి అధికారికంగా ప్రకటించాక అందరూ నవీన్ యాదవ్ కి మద్దతు పలుకుతారని మరికొందరు పేర్కొంటున్నారు.

## క్రాంప్టన్ గ్రీవ్స్ కి ప్రతిష్టాత్మక గ్రీన్‌ప్రో సర్టిఫికేషన్




కొండాపూర్,మేజర్ న్యూస్ : భారతదేశ ప్రముఖ వినియోగదారు ఎలక్ట్రికల్ సంస్థ క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ మరో సుస్థిరత్వ మైలురాయిని అందుకుంది. మొత్తం లైటింగ్ ఉత్పత్తి శ్రేణికి బి టు బి గ్రీన్‌ప్రో సమ్మిట్ ఇండియా 2025లో ప్రతిష్టాత్మక గ్రీన్‌ప్రో సర్టిఫికేషన్ (టైప్ 1 ఎకోలేబుల్) లభించింది. దీనితో క్రాంప్టన్ పూర్తి గ్రీన్‌ప్రో సర్టిఫైడ్ సొల్యూషన్ శ్రేణి కలిగిన దేశంలో మొదటి లైటింగ్ కంపెనీగా నిలిచింది. ఇండోర్, ఇండస్ట్రియల్, అవుట్‌డోర్, సోలార్, హై మాస్ట్ లైటింగ్ వర్గాలలో గ్రీన్‌ప్రో సర్టిఫైడ్ సొల్యూషన్లతో క్రాంప్టన్ వ్యాపార సంస్థలు, సంస్థలకు గ్రీన్ బిల్డింగ్, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో సహకరించడానికి ముందడుగు వేసింది. ఈ సందర్భంగా కంపెనీ ఎండీ సీఈఓ ప్రోమీత్ ఘోష్ మాట్లాడుతూ "సుస్థిరత్వం క్రాంప్టన్ ఆవిష్కరణల్లో ప్రధాన అంశం. దేశంలోనే పూర్తి గ్రీన్‌ప్రో సర్టిఫైడ్ లైటింగ్ సొల్యూషన్ శ్రేణిని సాధించిన మొదటి సంస్థ అని అన్నారు. ఇది అధిక పనితీరు కలిగిన, నమ్మదగిన ఉత్పత్తులను అందించడంలో తమ సంకల్పాన్ని బలపరుస్తుందని తెలిపారు

## ఇంటి తాళాలను పగులగొట్టి చోరీలకు పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసిన ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఇంటి తాళాలను పగులగొట్టి తప్పించుకుని తిరుగుతున్న ఓ నిందితుడిని ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు అరెస్టు చేసి,అతనివద్దనుంచి 14.5 తులాల బంగారు అభరణాలు,రూ.10వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఉస్మానియా యూనివర్సిటీ డివిజన్ ఏ.సి.పి. జి. జగన్ తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు....నాచారం కార్తీకేయనగర్‌లోని ఆర్.ఎస్. ప్లాజాకు చెందిన మర్నేనేని బాల ధీరజ్(30) ఫిజియో థెరపిస్ట్‌గా పనిచేస్తుంటాడు. ఇతనిమీద టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్‌లోకూడ చోరీ కేసు నమోదు అయి ఉందన్నారు. గత నెల 27వ తేదిన సాయంత్రం తార్నాకా ప్రాంతానికి చెందిన ఫిర్యాదుదారుడు విదేశాలకు వెళ్ళుతున్న తన కుమారుడు,మనవడిని శంషాబాద్ ఏయిర్ పోర్ట్‌కు పంపించేందుకు కుటుంబ సభ్యులతోకల్సి ఇంటికి తాళంవేసి వెళ్ళారు. ఈనెల 28వ తేది ఇంటికి వచ్చి,యధావిధిగా ఫిర్యాదుడి భార్య గదిలో నిద్రపోయిందని,తెల్లవారు జామున లేచి కుమారుడి గదిలోనున్న పలు వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయని,లాకర్‌లోనున్న 14.5 తులాల బంగారు అభరణాలు,రూ.10వేల నగదుకూడ కనిపించకుండా పోవడంతో, ఫిర్యాదుదారుడు వెంటనే ఓ.యు. పోలీస్ స్టేషన్‌కువచ్చి,తమ ఇంట్లో చోరీ జరిగిందంటూ లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని ఏ.సి.పి. జగన్ తెలిపారు. . ఈ కేసును ఈస్ట్ జోన్ డి.సి.పి. బి. బాలస్వామి,అదనపు డి.సి.పి. జె. నర్సయ్యల ఆదేశాలమేరకు, సీరియస్‌గా తీసుకున్న ఇన్‌స్పెక్టర్ ఎం. అప్పలనాయుడు,డి.ఐ. ఎస్.రవికుమార్‌ల ఆధ్వర్యంలో తమ పోలీసు సిబ్బంది ప్రత్యేక టీమ్‌గా ఏర్పడి,నిందితుడికోసం గాలిస్తుండగా, ఈనెల 6వ తేదిన సాయంత్రం అనుమానస్పదంగా తమ పోలీసులకు తారసపడడంతో, అతన్ని అదుపులోకి తీసుకుని విచారించగా, చేసిన నేరాన్ని పోలీసులముందు ఒప్పుకోవడంతో, అతన్ని వెంటనే అరెస్టు చేసి,అతనివద్దనుంచి 14.5తులాల బంగారు అభరణాలు,రూ.10వేల నగదును స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఏ.సి.పి. జగన్ తెలిపారు. ఈ కేసును శరవేగంగా ధర్యాప్తు చేపట్టి,నిందితుడిని అరెస్టుచేసినందుకు, డి.సి.పి. బాలస్వామి, ప్రత్యేకంగా ఓ.యు. పోలీసు సిబ్బంది పనితీరును ప్రత్యేకంగా ప్రశంసించి,తగిన రివార్డును అందజేస్తామన్నారు. ఈ కేసును ఇన్‌స్పెక్టర్ ఎం. అప్పలనాయుడు కేసును నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నారు.

## మెడికల్ ఎడ్యుకేషన్‌లో ప్రాథమిక కోర్సు (బిసిఎంఈ) ప్రారంభం - ప్రిన్సిపల్ ఇంద్ర





హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : మూడు రోజుల శిక్షణ కార్యక్రమం అక్టోబర్ 7 నుండి 10 వరకు 2025 గాంధీ మెడికల్ కాలేజీ, సికింద్రాబాద్‌లోని రీజినల్ సెంటర్‌లో జరుగుతాయి అని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ లో ఉన్న 25 మెడికల్ కాలేజీల నుండి ప్రిన్సిపల్స్, సూపరింటెండెంట్లు, మరియు ఎంఈయు/సీసీ సభ్యులు పాల్గొన్నారు. ఇది దేశవ్యాప్తంగా మెడికల్ విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే ఉద్దేశంతో ఎన్ ఎం సి ప్రవేశపెట్టిన సిబిఎంఈ లో భాగంగా నిర్వహించబడుతోంది అని గాంధీ హాస్పిటల్ సూపర్డెంట్ వాణి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ డా. ఇందిరా సూపరింటెండెంట్ డా. వాణి . ఉస్మానియా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రాజారావు, వైస్ ప్రిన్సిపల్ డా. రవి శేఖర్ రావు మరియు రాజారామ్ . రీజినల్ సెంటర్ కన్వీనర్ డా. కిరణ్ మాదల. కో–కన్వీనర్ డా. సుబోధ్ కుమార్ మరియు ఇతర ఎం ఈ యు సభ్యులతో కలిసి ప్రారంభించారు.

## రాజీవ్ గృహ కల్ప కాలనీలో మౌలిక వసతులు కల్పించండి రామచంద్రనాయక్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : రాజీవ్ గృహకల్ప కాలనీలో పలు సమస్యల పరిష్కారంతోపాటు, మౌలిక వసతులు కల్పించాలని నాయకులను, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను కలిసిన రామచంద్రనాయక్ వారి మిత్రబృందం మంగళవారం వినతిపత్రం అందజేశారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో గృహకల్ప కాలనీ పలు సమస్యల గురించి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుత్బుల్లాపూర్ ఇన్చార్జి కొలను హనుమంత్ రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సాబీర్ అలీ, ఇంజనీరింగ్ సెక్షన్ ప్రవీణ్ లను కలసి పలు సమస్యల పైన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కాలనీలో నెలకొన్న సిసి రోడ్డు, అండర్ డ్రైనేజీ పైపులు చేయవలసి ఉందన్నారు. ఈ నెలలో వచ్చే నాలుగైదు రోజులలో పనులు మొదలుపెట్టాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులను, అధికారులను కలిసిన వారిలో పాస్టర్ జాషువా, రాందాస్, జార్జ్, నవీన్, రాజేష్ , ఎల్లా స్వామి, ఉన్నారు.

## ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీశైలాన్ని దర్శించుకున్న కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని కెకెఎం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ మంగళవారం శ్రీశ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానాన్ని దర్శించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కూన శ్రీనివాస్ గౌడ్ కి ఆలయ అర్చకులు వేద మంత్రాలు, ద్వానుల ద్వారా స్వామివారి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరిన వరాలిచ్చే కొంగు బంగారు తల్లి అని, ఆ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంద్రసేన గుప్తా, శ్రీరాములు, నరసింహారెడ్డి, ఆర్ యాదగిరి, చౌద శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్, సురేష్, ఉలిపి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలీ




గాజాలో ఇజ్రాయిల్ బాంబు దాడులను ఆపాలని పాలస్తీనాకు స్వేచ్ఛఇవ్వాలని కోరుతూ వీఎస్టీ నుండి ధర్నా చౌక్ వరకు వామపక్షపార్టీలు,ప్రజాసంఘాలు మహార్యాలీ నిర్వహించారు. సీపీఐ నేతలు, సీపీఎం నేతలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**